THE BOOK WAS DRENCHED

TEXT PROBLEM WITHIN THE BOOK ONLY

శ్రీరస్తు.

శ్రీశోభనాద్రీశ్వరోవిజయతేతామ్.

శుభమస్తు.

గోవర్ధనోద్ధారణము.

ఇది

శ్రీ రాజా వేంకటాద్ర్యప్పారాయ విరచితము.

నూజవీడు.



కవిప్రశంస

శ్రీయుత పానుగంటి లక్ష్మీనరసింహారావుగారిది

పద్యాలోకన

శ్రీమదిత్యాది శ్రీమాన్ బొమ్మకంటి వీరరాఘవాచార్యులవారు.

నూజవీడు,

శ్రీగౌరీ ముద్రాక్షరశాలయందు,

ముద్రించి ప్రకటింపఁబడినది.

1928.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్,

శ్రీరస్తు.

శ్రీశోభనాద్రీశ్వరో విజయతామ్.

శా. శ్రీ నారాయణమూర్తి నాస్త్రసుపదంబుల్ ◆ శేషాద్రిసంగారి మే
లౌకాయామంబు నగంబుసంగతులను, నా ◆ గిజ్ఞాతి నాపన్నుబున్
చేకొంచున్ భువనాలి బెంచి, తుదకున్ ◆ శిక్షించి, పుట్టింపుచు, మూ
ర్తాకారంబుల(బొల్చు వేల్పు పరుని ◆ ద్ధ్యానించుచున్ గొల్చెదన్.

పల్లవకామినీనయన ◆ వారిచరంబులు, కేశబృందభృం
గోల్లసనంబు, దివ్యరుచి ◆ రోత్తిపలాంశ జరాజనాభముల్
సల్లలితాననాబ్జచయ ◆ సంగతినొప్పు సుమాపవాటిలో
నల్లనవాడు కృష్ణగజ ◆ మంచితసత్కృపమమ్ము(బ్రోచుతన్.

వనగోపీనయనాబ్జరాజి యలరన్ ◆ వైభంబ దేవేంద్ర బం
ధుర గర్వాంధ్యఘనాంబువర్షము నగమ్ము నం ◆ తోషంబుతో ధేనువుల్
కెరలన్ భానుకరంబుపోల్కి.. మనుపే ◆ కెంగేలు గోవర్ధనం
బురుసాలభ్యముతో డనెత్తె మదిలో ◆ నూహింతు నాహస్తమున్.

శుభమస్తు.

పాత్రపట్టిక.

1 కృష్ణుఁడు.

2 గోపకులు.

3 గోపికలు.

4 విప్రకన్యలు.

5 బలరాముఁడు.

6 నందుఁడు.

7 దేవేంద్రుఁడు.

8 బృహస్పతి.

9 భటుఁడు.

10 అప్సరసలు.

11 ద్వారపాలకుఁడు.

పూర్వరంగము.

— ⟶o⟵ —

కవి ప్రశంస.

ప్రవేశము—పుష్పాంజలితో సూత్రధారుఁడు.


ఘనతరంబగు లతి ♦ కాలతాంతములఁ
దరుణసంతతుల హ్రా ♦ స్వాసితాంతములఁ
బరిమళింపఁగఁ జేసి ♦ వసుధనంతయును
నెలమిఁ జేకూర్చెను ♦ నెవ్వఁడు నేర్పునఁ
బ్రకృతి సుందరమూర్తిఁ ♦ బ్రతిభ మీఱఁగనుఁ
గొక్కొ-క్కు-గతి సుఖం ♦ బొసఁగ నూర్పుచుండెఁ
బరిమళానిలములఁ ♦ బండువెన్నెలలఁ
గలకంఠసద్వచః ♦ గతుల సీతెంబు
హాయినుండఁగఁ జేసి ♦ సంతోషమిచ్చు
శుకవాటిక ప్రద ♦ ర్శనముగఁ జెప్పి
యూరక జాగుచేయుచు ♦ నుండెననుచు
రోసమూనకుఁ డోస ♦ భాసదులార!
చెలువంపు వెలయాలి ♦ చెలిమియుం బోలె
క్షణభంగురంబైన ♦ సంతతోభనము
కలకాలమొక రీతి ♦ నిలువంగఁ బోదు
సత్యంబు చెప్పెద ♦ సర్వగతుఁడని
సత్కవిరసంబె శా ♦ శ్వతసుఖావహము
కాన మీహృదయముల్ ♦ గరఁగించుకొఱకు
సమధికానందంబు ♦ సమకూర్చుకొఱకు
నొకరూపకంబుఁ బ్ర ♦ యోగింతుఁ గనుఁడు

పౌరుషంబున ఘన్న ♦ పరిపోషణమున
దక్షిణాపథమేలి ♦ తెమశే సుహిమ
కలకాలమును వెల్గు ♦ కాకతీయాంధ్ర
పీఠభూపాలుర ♦ విజయకేసరులకు
నాయకులగా దండ ♦ నాథులుగాను
సేవమన్న వెలమభూ ♦ నేతలానాడు
శౌర్యవిఖ్యాతి బా ♦ జనులుగామరి;
ఆంధ్ర వెలనూర్వ ♦ యంబులోన
బిరుదగద్దెలుగొన్న ♦ విష్ణుగోత్ర
పరుల సత్ప్రాయ ♦ వంశభూషితులు
ఘన దాన ధర్మార్థి ♦ ఖని సైనవారు
సుయర్యాత్మ పూండలి ♦ కొగ్నిధవృగము
నైన రాజాంగ ♦ యాప్తసాయనికి
పురోహితోగిపాత్రి ♦ సాగ్రైధన్య షు
ఘనసీమగ్రముడరీతి ♦ గన్నటియుకు
నాంధ్రాంగ్లశాసలం ♦ దభ్యాసకంను
సూరిపద్యహితుండు ♦ సుజనసమ్మతుండు
నైసర్గి క్రీవేంక ♦ టాద్రిస్వామి రాయు
రుచిర వాగ్వైభవ నె ♦ ఱుఁగనిలారు!
ఆనపిరాజేంద్రుఁ ♦ డిసీకొన్గలము సం
గ్రహమంబులను హృద్య ♦ కాయాంతకృతియు,
నా వెన్న దుర్గార్థ ♦ నాంతి రూపకము
వరుసగా మత్తితొన్న ♦ పద్యమాలికలు
శ్లోకయించి యిప్పుము ♦ లీలావతారు

3

శ్రీకృష్ణదేవుని ♦ చిత్రచరిత్ర
లందొక్క కథయూప ♦ కాకృతితోడఁ
దనరు గోవర్ధనో ♦ ద్ధారణంబనగ
పలుకు పల్కునదేని ♦ లోలుకరచించె
నానాటకమె యిప్పు ♦ డాడుచున్నార
మరసి యానందింపుఁ ♦ డయ్య మీరెల్ల
వేళమిం చేనటంచు ♦ వినుపకుఁడయ్య
యారంభమగు నాట ♦ కాభినయంబు
వినవచ్చునల్లదే ♦ వేణుగానంబు
చెవులఁదన్పుచునుండెఁ ♦ జెలుగజ్జెరవళి
యాలకింపుండదే ♦ యంభారవంబు
హోహో యనెడి గోప ♦ కుల కాంతలవిగో:
వేణుగోపాలుండు ♦ వేంచేయుచుండె
సావధానులుగండు ♦ సాధువులార!

(పుష్పాంజలివిడచి నిష్క్రమించు [illegible] :



శ్రీరస్తు.

శ్రీశోభనాద్రీశ్వరో విజయతేతరామ్.

శుభమస్తు.

గోవర్ధనోద్ధారణము.

ప్రథమాంకము.

ప్రవేశము—గోపబాలురు.

1 వ గోప.—రొప్పు! రొప్పు! ఇటు. ఇటు. అదిగో! చూచితిరా! ఉరుము బోయు ఘనఘనాఘనములు భూమిఁ బెట్టక, తిరుగుచువచ్చిన వారిని పోవుచున్నదే!

2 వ గోప.—మెఱుపులు. మెఱుపులు. ఓహో! దీనికి నాడులంతయుఁ బాగ నెక్కి, కొమ్ముల కెగఁబ్రాకినవిరా. కావున నెదురైన వారిప్పు డంత తలవిసరుచుఁ బైబడుచున్నవి.

3 వ గోప.—సఖీ! దీని నాప మన తరముగాదురా! కృష్ణుఁడైనను బల రాముఁడైనను రావలెనురా!

4 వ గోప.—అదిగో మన కృష్ణుఁడిటకు వచ్చుచున్నాఁడు. ఓరీ! కృష్ణా!

(మురళి వాయించుచు కృష్ణుఁడు ప్రవేశించును.)

కృష్ణ.—ఏమి! ఏమి యుపద్రవము వచ్చినదిరా! ఇట్లు కేకలు వేయుచున్నారు.

1 వ గోప—కృష్ణా! ఈయాఁబోతు మామాట వినకున్నదిరా! నీవు పోయి దాని నావలకుఁ దోలివెయ్యి.

కృష్ణు—అదిచాల సాధువృషభమే. ఇట్లేల చేయుచున్నది? మీరు దానిని గఱ్ఱలతోఁ గొట్టి రెచ్చఁగొట్టి యుండవలెనురా! (తనచేతిలోనికఱ్ఱను క్రిందఁబడవైచి) నేనిదే దాని మరల్చి వచ్చెదను.

గోపాలురు—వలదు. వలదురా! కృష్ణా! అదిచాలఁ గోపముగానున్నది. నీవు కఱ్ఱలేక దాని సమీపింపరాదు.

కృష్ణు—కఱ్ఱయుండిన మాత్రము నాకెట్టి సహకారి యగును? నీవు తెలియ దూరముండుము. (నిష్క్రమించును.)

3 వ గోప—చూచితిరా! వింత. మనల జూచినంతటనే, కొమ్ములు నిక్కించి, తలవంచుకొని బుసకొట్టుచు వెంటబడినది. కృష్ణుఁ డట్టెపోయి యట్టె మెడ నిమురగా నాతనిచేయి నాకుచున్నది.

4 వ గోప—మన కృష్ణునియొద్ద నేదో మాయ యున్నదిరా.

కృష్ణు—(ప్రవేశించి) ఓరీ! ఆఁబోతు దానికదియే పోవుచున్నది చూచితిరా.

1 వ గోప—నీకేమైన మంత్రము వచ్చునా! కృష్ణా!

కృష్ణు—వెఱ్ఱులారా! కన్నులతోఁ జూచుచుండియు నేనేదో మంత్ర మున్నదను చున్నారా? దీని రహస్యము చెప్పెద వినుండు.

తే. గీ. భూమినేదైన సాధింపఁ ♦ బోవునపుడు
దాని కుపయుక్తమగుదారిఁ ♦ దలపవలయు;
గరుణచేతను వశ్యమైన ♦ కరణిఁ జనులు
శౌర్యమున నెల్లవేళల ♦ సాధ్యపడరు.

తే. గీ. కాంచరే! మీరు కొట్టంగఁ ♦ గోపముఁ గినిసి
పోవఁగావచ్చు వృషభమే ♦ పోయి దయను
దువ్వ, శాంతించి తనదారిఁ ♦ దొలఁగిపోవు
మంత్రమని మీరు వెఱ్ఱులై ♦ మదిఁ దలంప.

1 వ గోప — మేము దుష్టవాఁక నెక్కడిది? అది చూడఁగనే మా పైఁబడుచుండె.

2 వ గోప — పోసీరా! కృష్ణా! ఈ దెబ్బకు వాని కిట్లంటివి. అదిగో మేము మేపు మందలు చూడుము. నీవు మేపునది చూడుము. నీవన్నియు బలిసి, నవనవలాడుచు, బాగుగఁ జూచిన దృష్టి తగులునేమో యనునట్లుండ, మావి బక్కచిక్కి జోరీఁగలతోఁ గొట్టుకొనుచు, నెట్లెట్లోయున్నవి. దీనికేమందువు.

కృష్ణు — అరెరే! ఇదికూడ మంత్రబలమనియేనా మీబుద్ధి, నావలెనే మీరుకూడ మీగోవులను శ్రద్ధతోఁ గాపాడుచున్న యెడల నవియును బలిసి బాగుగ నుండునురా! అట్లుగాక మీరు మీమీ మందల నడవికిఁ దోలి, యేదియో యొక చెట్టునీడను గోలికాయలో, కోతికొమ్మచ్చులో యాడుకొనుచు మఱల సాయంకాలము దనుక మందల నంకనే చూడక యవి యేపులివాతనో, యే చెఱువు చేతనో పడినగిట్టైన నెఱుఁగకున్న వాని గతి యెట్లుండునురా! ఇఁక నేనో—

1 వ గోప — నీవు పిల్లనగ్రోవి వాయించుచు గోపికలతో నాడుచుందువు.

కృష్ణు — సఖీ! నేనట్లాడిననేమి? నా మిత్రగణములైన గోవులపని యేమఱుదునా! ఉదయముననే గోవులఁ దీసికొని, లేఁత పచ్చిక గలచోట్ల నెవకి మేపుదును. వానికే క్రూరమృగంబుల వలన భయంబు గలుగకుండఁ గాచుచు మందచుట్టును దిరుగుదును. ఏదైన నొక దాని కించుక రోగసూచనలు చూపట్టెనేని, తోడనే మన యయ్యలతోఁ జెప్పి దానికి మందిప్పించుదును. మందలోఁగల ప్రతి గోవునందును స్నేహభావంబున మెలఁగుచు, వాని నన్నిటి నాతోఁబుట్టువులుగా నెంతును. ఇఁక నే గోపికలఁగూడి పాడిననేమి? కోఁతులతోఁ జేరి యాడిననేమి?

గోవర్ధనోద్ధారణము.

అదిగాక మీరు దృష్టిదోషము తగులునని యేమియో సె... చున్నారు. శరీర జాడ్యముచే నేదియైనఁ గృశించి చెడిపో... గాని, చూచి మెచ్చుకొన్నంత మాత్రమున నేమి హాయి... గలుగఁ గలదా! అదిగో! మీగోవులలో మంచివానికిఁ ... గొమ్ములకు వెండ్రుకల దాళ్లు, పాలిగవ్వలపేరులు నిం... వియో కట్టియున్నారు. అదిగో! ముద్దుల మూటఁగట్టు నా... యూవుస కేమైనఁ గట్టితినా! దానియందము చూడుడు.

సీ. నిండు చందురునిపై • న్నెలఁబోలె శాంతమై,
ధవళమై, నున్నైన • తనువుతోడఁ
వాటమౌ వంపుతో • వరమనోహరమౌ
నిగనిగ ల్గలకొమ్ము • సొగసుతోడఁ
బుణ్యకాంతముఖంబు • పోలిక సిరులొల్కు
ముద్దుమూటలఁగట్టు • మోముతోడ
నమృత భాండముభంగి • నమలమై క్షీరసం
పూర్ణమై నిండైన • పొదుఁగుతోడ

తే. గీ. నమరభామల నసుమ నా • కముల నిహార
ణంబు సేసెడి విధమున • నాలమంద
లందుఁ దిరిగెడునాయావు • నందమెంచఁ
గమలభవునికి నాల్గ్వో • కటిమి గాదె.

ఏదిరా! దానికింక నే దృష్టియుఁ దగులదేమి? పిచ్చియూహ... విడిచి మీగోవులఁగూడ భద్రముగఁ గాపాడుడు లేని నా... ఎతెనే మీవియు బాగుగ వర్ధిల్లఁగలవు.

... —సరియే! సమాధానముల కేమి లెమ్ము. ఎవరెగుట్టు వారు వెలికిఁ జెప్పెదరా. పోనిమ్ము, ఆవులనుగూర్చి యిట్లు చెప్పితిని. అద్భుతములైన నీయితర చర్యలగురించి యేమందువు? అవి

మనుష్యుల కసాధ్యములేకదా! నీకొఱ్ఱఁ దప్పక యేదెనా పనిక గొప్ప మాయయున్నది.

వసు—మనుష్యులతోఁ బాటుగ వీరుకూడ నాపనులఁ జేయఁ దున్నారా? ఇంచుకంత ధైర్యము గలిగిన వని యెల్లరకు సులభ మునే సుమా!

సీ. గాలియైనను సోఁకఁ ● జాలక మునుకంప
ఘనగుహాల నాసేటి ● పథుసుఁదనము
అల్లరింద్లేపాతి ● యుపరి తచ్చినవారి
రోషం బపంగించు ● శౌ పటిమము
పసి నింగి కెగయని ● నిపుప కాళ్ళబకంబు
మెనినొక్కు. సేపాటి ● గపుసుఁదనసము
మొసలక పడియున్న ● మునపాపాముసు దల
మట్టించుటదియెంత ● మగతనంబు,

తే. గీ. మదిఁ దలంపక వీరలు ● మానవునకు
సాధ్యములు గావనెను నాసు ● చర్యలెల్ల
నించుకంత ధైర్యంబులో ● నెసఁగిరేని
సులభముగ మీఱఁజేయంగ ● వలనుపడవె.

ఓయనాక సోదరులారా! మనసారఁ బూనిరేని సత్యసత్ప్ర నులకు నసాధ్యమొకటి యున్నదటరా? మనము నాఁటిప కం చనువు కథలను తలపునకు దెచ్చుకొనుము.

సీ. సగర సుదనులు తు ● రగముకై భువిఁద్రవ్వి
చెలఁగి మున్నీరుగాఁ ● జేయలేదె
ఘనతపోసిద్ధియూ న ● గస్త్యుండు కోపించి
సాగరోదకమెల్లఁ ● దాగలేదె?
వీరులౌ వానరుల్ ● విక్రమంబున భూరి
గిరివరంబుల నూడఁ ● బెఱుకలేదె!

తనమాట నిలుపంగ ♦ మును గాధినందనుం
డపరదివంబుఁ జే ♦ యఁగ లేదె

తే. గీ. శక్తియుతులకు దైవంబు ♦ సాయమున్న
నలవిగానిది చూడ నీ ♦ యవనిలేదు
నీవునేను సయ్యాదిగాంచి ♦ నివ్విధంగున
విపులమాయాబలం బంట ♦ వెల్లికసము.

వ గోప—పోనిమ్ము. కృష్ణా! నీవు మాస్నేహితుఁడవని యెంచి ...
నీగుట్టు నీవుచెప్పక యేవేవియో సమాధానములు ...
మరల నోరెత్తము లెమ్ము.

కృష్ణు—చెలికాఁడా! నిజముచెప్పిన నిష్ఠురమా!

2 వ గోప—సరికాని, నీవిన్నినీతులు చెప్పుచున్నావు, ఎంత తెలిసిన నా
డవుగదా మొన్న గోపికలు స్నానముఁ జేయుచుండగా వారి
గుడ్డలఁ దలపై నిడుకొని చెట్టునకెగఁబ్రాకితి వని చెప్పుకొనిరి
మనలో మనమాట; ఏమిచెప్పాము. *

కృష్ణు—(నవ్వి) ఓహో! ఇదివినావెట్లు తెలిసినది?

4 వ గోప—ఆగోపికలేవచ్చి పల్లెయంతయుఁ జెప్పిరి.

కృష్ణు—(నవ్వి) ఓహోహో! అట్లా! నీవేల యూహనుఁ జేయవలెనని యూహ
గుచున్నారు; కావునఁ జెప్పెద, గోపకులారా! నామనసులో
నీభువిఁగల కార్యములందు నెక్కువ తక్కువలు లేవు సుఁడీ! నా
కన్నియు నొక్కరూపే. మాయమ్మ యశోదకొంగుఁ బాలు
దాగ్రవుటెంత సులభమో, ఘోర రాక్షసులతోఁ బోరి వారి
రక్తము పీల్చుటయు నంత సులభమని నా యభిప్రాయము.
ఉట్టిపై నున్న కుండనుఁ దూఁటు పొడుచుట యెంతగొప్పయో,
మదించిన యేనుఁగు కుంభస్థలముల రంపగ్రి పొడుచుటయు
నంతటి దనియే నానమ్మకము, అనేక వీరులఁద్రుంచి, శత్రు

రాజుల పతాకము మోసికొనివచ్చు టెంతఘనకార్యమో, యే
మఱిచియున్న గోపికల వస్త్రములం దలపైఁ బెట్టుకొని పారిపోవు
టయు నాకంతటి ఘనకార్యమే.

చ. కువలయమందుఁ గర్మముల ♦ గొప్పది చిన్నది యన్న భేదభా
వవిధము లేదు నాకుఁ బరు ♦ వర్గము లన్నిటిఁ జిన్నకత్తితోఁ
దవిలి మురల్చునట్లు పడి ♦ ధామునఁ జేయున్, భువనాళిఁ గిట్టునన్
దివిఁ బరిగింపనేర్తు నిదె ♦ తెల్పితి నా వగు చిత్రచర్యలన్.

ఉ. బాలకుమార! మచ్చరిత ♦ భంగుల నిక్కమెఱుంగ నెవ్వరుం
జాలరు; నాకు నిష్టమగు ♦ చందము వర్తిలుచుందు నెందు; నా
లీలల కష్టసాబలము ♦ లేమి; జగత్త్రితయంబులోని జీ
వాలిని నాదుఁ జేయుచు న ♦ నంత కృపామతిఁ గాంతు నెల్లరన్.

ఉ. కాపురుష ప్రమనోవిమోహ ♦ కార్యము లెప్పుడుఁ జేసి, నిర్దయన్
భావమునుండి తోలి సమ ♦ భంగిని ప్రాణులఁ గూర్మిఁ గాంచినన్
శ్రీవిభవంబుల స్పృశసి ♦ చేయుచు రుత్తమమౌ పథంబు; దు
ర్భావముగల్గు క్రూరులకు నే ♦ శత్రుల పాలగుచుంద్రు మిత్రమా!

2 వ గోప—నీవిప్పుడు చెప్పినదాని కంతకు నాకర్థమైనఁ దెలియలేదు. పోనిమ్ము. నీవు మాకు మిత్రుఁడవు మేము నీకు హితులము. ఇంత చాలదా!

కృష్ణు—నాకుఁ గావలసినదే యంత, తక్కిన తెలివితేటలున్నను లేకున్నను నాకొక్కటియే.

3 వ గోప—మేము పట్టి మోటువారము. పల్లెటూరిని వారము. ప నీవింతదాఁక చెప్పిన యాపెద్దపెద్ద మాటలలో మమ్ముఁ జేర్చుకొనరాదా?

కృష్ణుడు—నాకంతకంటెఁ బరమానందము వేఱుగనున్నదా! ఇదిగో ఇప్పుడొక చిత్రము చేసి వేడుక నందుదము.

1 వ గోప— } సరి గాని యిప్పుడు మాకాఁకలిగా నున్నది. ఇంటికిఁ
2 వ గోప— } బోయి భుజించి మరల వచ్చి యాడుకొందము.

కృష్ణ—ఇప్పుడంతదూరము పోనవసరము లేదు. ఈయాటలో మీ యాఁకలి గూడ తీరనున్నది.

3 వ గోప—కృష్ణా! ఏదైన నగాధ సంకటమున మమ్ముదింపి వేయఁదలచితివా!

కృష్ణ—మిమ్ముదింపి నేనుకూడ దిగఁ నాడుచునే. భయపడవలదు. అదిగో ఆవనములో గొప్ప ధీమంతులుగా నటించుచున్న బాహ్మణు లెవిరో, యజ్ఞము చేయుచున్నారు, కనఁబడుచున్నదా?

1 వ గోప—ఆ!

కృష్ణ—వారల కడకుఁబోయి శ్రీమందునకు చాల నాఁకలిఁగొని యుంటిమనియుఁ గావునఁ గొంచె మన్నము పెట్టుఁడనియు నడుగుఁడు.

1 వ గోప—పోయినవారల కన్నమిడకుండుట యట్లుండగా వారి యాగభూములఁ జేరఁబోయితిమని తిన్నఁ బంపరుగదా!

2 వ గోప—ఆ! తన్నిన మనమేమా యూరకుందువారము?

కృష్ణ—మీకెందులకు భయము? వారేదైన నొప్పి చెబ్బ సహించి [illegible] వచ్చిన మూడులోకములు నాకుఁ గ్రిందులవ. కావలెను. పొండు.

1 వ గోప—సరే పోయెదము.

(గొల్లపిల్లలు నిష్క్రమింతురు.)

3 వ గోప—కాని దీనిలోనేమున యేమున్నది? వారికిష్టమైన [illegible] పెట్టెదరు. లేకున్నఁ బొమ్మనెదరు.

కృష్ణ—నీవు ఆక చూచుచుండుము.

4 వ గోప—వారు మనకన్నమును పెట్టరేమో.

కృష్ణ—పెట్టక పోవచ్చును.

4 వ గోప—ఇంక మన కన్నమో?

కృష్ణు—దానికదియే వచ్చును.

3 వ గోప—అదెట్లు?

కృష్ణు—అదియే దీనిలో వింత. విప్రులు మన కన్నము పెట్టరు. ఐనను మన కన్నము దొరకఁగలదు.

4 వ గోప—ఎట్లు దొరకును? అదిగో! మనవారి నాదారినే రావలదని యెవ్వఁడో యాటంక పెట్టుచున్నాఁడు.

3 వ గోప—బ్రతిమాలుకొని యదే వనము లోనికిఁ బోవుచున్నారే.

4 వ గోప—మన కన్నము దొరకునట్లు నాకు నమ్మకము లేదు.

కృష్ణు—నీవు పిరికుండవుగా? మీకాఁకలిదీరు యోగమున్న యెడల దాని యంతట నదియే యన్నము వచ్చి మీనోటఁ బడఁగలదు. అట్టి యోగము లేకున్న మీయిండ్లకేగిన మీ యమ్మలుకూడ మీ కన్నము పెట్టరు.

4 వ గోప—అదుగో! మనవారు వట్టిచేతులతోడనే వచ్చుచున్నారు.

3 వ గోప—వెనుక పంపెద మనినారేమో?

4 వ గోప—గొల్లలమైన మనము కోరుటయు వారు పంపుటయుఁ గూడనా! మనవారి మూను మొగములు, తప్పటడుగులు చూఁడ నాకాశే లన్నియుఁ బోయినవి.

1 వ గోప—(ప్రవేశించి) కృష్ణా! "బ్రాహ్మణోత్తములు యజ్ఞములు చేయుచున్నను గొల్లగాడిచెల కన్నమా" అని మమ్ముఁ బారఁ దోలినారు. మమ్ము నిష్కారణముగాఁ బంపించితివి.

కృష్ణు—మీ రెవ్వరి నడిగినారు?

4 వ గోప—ఆ బాపనయ్యలనే.

కృష్ణు—ఈసారిపోయి యాబాపనమ్మల నడుగుఁడు. మీ కన్నము తప్పక పెట్టుదురు.

1 వ గోప—ఊం హు! నావల్లకాదు. మగండు వద్దన్నఁ బెండ్లాడు పెట్టునా?

కృష్ణు—పోసీ! నా పేరుచెప్పి యడుగుడు.

2 వ గోప—నీపేరు నీవేపోయి చెప్పుకొనుము.

కృష్ణు—ఓరీ! నేనీయుదయమున వృషభాసురుని దోలిపెట్టినందునకైనఁ బోరాదా?

1 వ గోప—సరియే! ఈసారి వారు పెట్టకున్న మనమ్ముల మాటేఁ బొమ్మనవుగా!

కృష్ణు—అట్లే పొమ్ము.

2, 1 గోప—(విమ్ర్యించుచున్నారు.)

కృష్ణు—ఓరీ! లోకములో నెంతి గొప్పవానినయి మనపై బేసుచ్చును వాని యూనువారి దయయున్నఁ జాలునని మీ కేలానంగరు కాఁబోలును.

3 వ గోప—ఈసారి నీమాట నిజమగునట్లున్నదే కృష్ణా!

కృష్ణు—నామాట యెల్లప్పుడును నిజమే. అసత్యమైనను నిజమే. అదిగో! మనవారు పోయినతోడనే దాహమిచ్చి లోనికిఁబోయి యన్నపుగుండలఁ దామే మోసి యిక్కడకుఁ దెచ్చుచున్నారు. చూచితిరా? ఈమాత్రము వినయ లేని యప్పుడు వారి మగలెంత నిష్ఠతో నెన్ని తపస్సులు చేసిననేమి?

(ప్రవేశము—1, 2 గోపాలురు, వారివెంట నలుగురు విప్రకన్యలు అన్నపుఁ గుండలతో)

కృష్ణు—తల్లులారా! అడిగినది పెట్టినొల్లరేని వా యని యావలకుఁ దోలక మృష్టాన్నంబుల దెచ్చుటయు, నందులో మీరలు గొని వచ్చుటచే మీకు వందనములు. బరువైన యీభాండముల

మోయుటచే అమ్మా! మీకరపల్లవంబు లెంత నొచ్చెనోకదా! మావారిచేఁ బంపకపోయితిరా?

విప్రకన్య—కృష్ణా! చిన్నబిడ్డలగు మీరలడిగినప్పుడు అన్నముఁ దెచ్చుట యొక కష్టమేనా?

కృష్ణు—అమ్మలారా! మీహృదయములు దయారస పూరితములు. కావున నట్లనుచున్నారు. దయయేగదా సకల ధర్మములకు మూలకారణము. మరియు, నోటల్లీ! తనకు గలిగియు క్షుధార్తుని నిరాకరించుసంతటి పాతకమును, అన్నదానమంతటి మహా పుణ్యమును లేవుగదా!

చ. శ్వపచుఁడటంచు హీనకుల ♦ జాతుఁడటంచు క్షుదార్తునిన్ మదిన్
గృప విడియన్నమీయ కడి ♦ కింపెప వారలు మేలుఁగాంతురే
తపముల నెన్ని జేసినను ♦ దప్పిర నిత్యలదీక్షతోడనే
జపములఁజేసినన్ వివిధ ♦ శాస్త్రచయంబుల నెన్ని నేర్చినన్.

1 వ విప్రకన్య—(తనవారితో) ఓసీ! వదినా! చిత్రము. మొదట నీగోపబాలురను నిరాకరించినతోడనే యజ్ఞమాచరించు మన వారికి యాగ మంత్రములు స్మరణకు వచ్చుటమానె. అగ్నులు దీప్తిదగ్గెను. హోతలు కలవరపడఁ జొచ్చిరి. కాని మనము వీరికి అన్నభాండములతో వెడలిన తోడనే మరల యజ్ఞకార్యము నిర్విఘ్నంతముగా కొనసాగ దొడఁగెను. ఆశ్చర్యము!

2 వ విప్రకన్య—ఆశ్చర్యమేమున్నది. అన్నమడిగిన వారిని నిరాకరించిన మనవారికి ధర్మసూత్రము తెలియుటకు యజ్ఞాధిపతియగు దైవము అట్లుచేసెను. ఇఁక పోవుదము రండు. నాయనలారా! మీరలు సావకాశముగా భుజింపుడు.

గొల్లలు—అమ్మా! నమస్కారము.

విప్రకన్య—(అన్నపుఁగుండలనిచ్చి నిష్క్రమింతురు).

1 వ గోప—ఏమోయి కృష్ణా! నీమాట యీనువారందరు నిట్లు వినుటకుఁ గారణమేమి?

2 వ గోప—అక్కడకుఁబోయి మేము నీపేరు చెప్పినతోడనే యొకరిమొగమొకరు చూచుకొని లోలోన నవ్వుకొనుచు నట్టికుండల గిన్నెల నెత్తిని మోసికొని పఱుగున వచ్చిరి. ఏది! రేపునేఁబిలిచెద. ఏమాత్రము వచ్చెదరో చూతు!

కృష్ణు—నాలోనేమున్నది? ఆనువారి స్వభావమట్టిది.

చ. మృదులములౌ స్వభావములు ♦ మేదిని వంతలఁ జూపలేనియా
హృదయపుమార్దవంబుఁ గల ♦ యింతులు "దేహి" యటన్న వానినే
యడనున భిక్షమీయకయె ♦ యూవలఁ దోలరు, వార లట్టిరో
టది యొకకారణంబు మఱి ♦ లందఱు వారల నెమ్మి గోరఁగన్.

అంతటి దయాపరలు గావుననే పిల్లలఁ గని పెంచుపని వారిపాలఁ బడినది. మన మెప్పుడైన మందల నేమఱినప్పుడు కొట్టునది యయ్యలు బుజ్జగించునది యమ్మలు గదా!

1 గోప—ఔను నీవన్నది నిజమే. మాయయ్య యొకనాడు దొడపన్నులూడఁ జెంపపైఁ గొట్టగా మాయమ్మ నమలుట కిన్ని పేలాలు నోటిలోఁ గొట్టినది.

2 గోప—ఇదేమి? ఇప్పుడు బలరాముఁడు, నందుఁడు వచ్చుచున్నారెందులకు?

కృష్ణు—ఇంకొకవేడుక జరుగనున్నది. గొప్పవేడుక!

1 గోప—ఏమది?

కృష్ణు—వీరింద్రయాగము చేయుటకు నాతో నాలోచింప వచ్చుచున్నారు. దేవలోకములో భోగభాగ్యములను ననుభవించు యింద్రునికి వేఱుగ యాగమెందులకు? యాగము మాన్పించి, యాగపదార్థములన్నియు మన వారలు కడుపునిండఁ దినుట కిప్పించెద జూడుఁడు.

ప్రవేశము—బలరాముఁడు; నందుఁడు.

నందు—కుమారా! ఇదేమి? ఈయున్నపుఁ గుండలు, ఈకూరవముంతలు ఇవన్నియు నెక్కడివిరా!

కృష్ణ—నాయనా! ఈపొగరెక్కిన వృషభము నావలనఁ దోలి వీరు చాల సలసి యాఁకలి గొనిరి. కావున విప్రాంగనల నడిగి వీరి కింతె భక్ష్యముల పెట్టించితిని.

బల—తమ్ముఁడా! అన్నిటిలో నీవేనా?

కృష్ణ—ఓనన్నా! అన్నిటిలో నేనే, నాతో నన్నియును. అదినాకు పుట్టుకతోడ నున్నపుసు వలదనిసఁ దప్పునా?

నందు—కృష్ణా! నీకెప్పుడును బెద్దవారితో నాటయే!

కృష్ణ—నాకున్నమాటయే పెద్దపెద్ద వారితో నాన్నా!

బల—అబ్బ! నీవు చాలఁ జతురుఁడవులెమ్ము. కాని తండ్రిగారేదియో నీతోఁ జెప్పవచ్చిరి. నెమ్మదిగ వినుము.

కృష్ణ—(సంతోషపూర్వకముగా) నాయనా! ఏమది?

నందు—ఆ! మరేమియు లేదు. ఇంద్రయాగము చేయుదుము. రమ్ము.

కృష్ణ—(అనిష్టముగ) చేయింపుఁడు.

నందు—నిన్ను బిలుచుకొని పోవుటకు వచ్చితిని.

కృష్ణ—నిర్ణయించు పెద్దలు తాము. నేనెందుకు?

బల—నీవుకూడ లేని యేసంబరమునకు అమ్మ యియ్యకొనదు.

కృష్ణ—నేఁజేయుమనినఁ జేసెదరా?

నందు—ఆటంక మేమున్నది?

కృష్ణ—వలదనిన మానుదురా!

నందు, బలరా—(ఊరకుందురు.)

కృష్ణ—పోనీ. మనలో మనమాట. ఒకవేళ మనము చేయుట మాని వేసిన నేమగునో?

సందు—ఆ! ఆ! ఎంతమాట! దేవరాజు కోపింపును. వర్షములు కురియవు.

కృష్ణ—ఇప్పుడీ యాగము చేయుటచే మీకేమైన వ్యయము ప్రయాసయు నున్నదా?

సందు—రెంటను విశేషముగనే కలుగును.

కృష్ణ—ఎవ్వరయిన నిట్టిపని చేయుట, చేయకున్న నెవరికో కోపము వచ్చుననియా? లేక దానివలన మనమేదైన లాభము నొందవచ్చుననియా? రెంటిలో నేది ముఖ్యము.

సందు—లాభము గలుగుటయే ముఖ్యము.

కృష్ణ—ఎవ్వరికయినఁ గోపము వచ్చునని కాదుకదా?

సందు—కాదు.

కృష్ణ—అట్టిలాభ మాపనిచేయకయే వచ్చుచుండిన వట్టియు నాపని చేయుట వ్యర్థముగునా!

సందు—అవును.

బల—లేనిపోని భారము తలపై వేసికొనుటకదా!

కృష్ణ—ఇట్టి యాగముచేసి యెన్ని యేండ్లయినది!

బల—ఎన్నో మాకు లెక్కా?

కృష్ణ—ఈసారి మానివేయుఁడు, మనకేమి యుపద్రవము గలుగునో చూచెదము.

సందు—ఈసారికి మాత్రము చేసిననేమి?

కృష్ణ—ఇఁకఁ బ్రతి పర్యాయము నీసారియే యందురు. నాయనా! మీకు సందేహమెందులకు?

ఉ. ధారుణి గొప్పకార్యములు • దారలఁ జేయుట లాభమేదొ చే
కూరుగ నటంచుఁగాక, మఱి • గొంకక చాలధనంబు నెవ్వరే

నూరక పాఱఁబోయు టది ♦ యెప్పుదు దుర్వ్యయ మౌను గాన ని
ష్కారణ మట్లుచేయుటలు ♦ గాంచిన విజ్ఞులు నింత సేయరే.

ఉ. కారణ మేదిలేక భువిఁ ♦ గార్య మదొక్కటి గల్గదింక నా
కారణకార్య నిర్ణయ మ ♦ ఖండ బలాఢ్యులైన దాఁటఁగా
నేరరు సృష్టిజాల మొక ♦ సీమముఁదప్పి చరింప దెప్పుడున్
మీరలె యిట్లొనర్చుటలు ♦ మేలొకొ? లెస్సఁదలంచి చూడుఁడీ.

ఉ. ఇచ్చ తెఱంగు కారణ ము ♦ కింతయు లేక చరించు నాజనుల్
గిచ్చయటంచు బాలకులు ♦ పేడి సర్వము గేలిసేయుచో
సచ్చరిత ప్రభావ్యులయి ♦ సర్వమెఱింగిన మీరె సేయఁగా
వచ్చునె! యూరిలోనఁ దల ♦ వంపుల కోర్చుచు నూరకుందురే.

బల—(కొంచెము కోపముతో) మాటలు చాలనేర్చితివని మేమెఱుఁ
గుదుము లెమ్ము. ఈయాగము మానుటచే నింద్రునికి గోపము
వచ్చిన నీనష్ట పడఁగలవా?

కృష్ణ—అన్నా! ఇంద్రునికిఁ గోపము వచ్చిన నేనష్టపడు విషయము
తరువాత. కాని యూతనికిఁ గోపమువచ్చినను మనకేమి కొఱఁతే!
స్వర్గమునకుఁ బోవలసినప్పుడుగదా మనకు వజ్రభయము!

క. కోపింపనిమ్ము శక్రునిఁ
గోపించిన మనకదేమి ♦ కొఱఁతవచును, స్వ
ర్గాపేక్ష నంత్యకాలము
పాపించినవారు గాదె ♦ భయ మందఁదగున్

అంతేకాక,

మ. సురనారీ జనలోలసంబుల గనున్ ♦ సొలింతలన్ నాకమం
దురు భోగంబులఁ గ్రిందుమీదెఱుఁగకే ♦ యుపొంగు దేవేంద్రుఁడీ
ధర నేమూలనొ వెఱ్ఱిగొల్లలు తనున్ ♦ దర్పించి యాగంబు సే
యరటంచున్ గ్రహియించునే భయముతో ♦ సల్లాడ మీకేటికిన్.

బల—వర్షముఁ గురియింపకున్నఁ జాలదా?

కృష్ణు—ఓహో! తుదకిదియా వినాసం దేహము? అభయము మీకే మాత్రమును వలదు. వాన గురియుటలో దేవేంద్రుఁడేమి చేయఁ గలఁడు?

ఆ. వె. స ప్రమందు నీరు ♦ చండభానునివేఁడి
దగుల నావిరిగను ♦ నెగసి దివిని
మేఘరూప మంది ♦ మేదిని వర్షించు
దీనిలోన నింద్రు ♦ తెలివి యేమి?

బలరా—అట్లయిన నింద్రునికిఁ దురాషాట్టనియు, మేఘ వాహనుఁడనియుఁ బేళ్లేల కలిగినవి?

కృష్ణ—నేతిబీరకాయలో నేయి యేమాత్రమున్నదో?

బలరా—(నవ్వి) కృష్ణా! నీవు మాటలలో నతిచతురుఁడవు. నీతో వాదింపలేము గాని నీవీయాగము నెందులకు మాన్పింప కంకణము కట్టితివో నాకుఁ దెల్పుము.

కృష్ణు—మిమ్ముల ననవసరమగు వ్యయమునుండి తప్పించుటకే! వేరేమి యున్నది?

సంద—అవ్యయ మిదివఱకే చేయబడినది. యాగ సంభారములన్నియు సిద్ధపఱుపఁబడినవి. ఇఁక నాగుట యెట్లు?

కృష్ణ—మఱేమియు మేలయ్యె. ఆసంభారములఁ దెప్పింపుఁడు. అవన్నియు నాయింద్రుని మొగమునఁ బారఁబోయుటకు మారు మన మందఱ మిష్టమైన పిండివంటలఁ జేసికొని కడుపులార భుజింతము. బీదలకింత పెట్టుదము. బ్రాహ్మణులకు మంచి దానము లిత్తము. గోవుల కిష్టమైన ధాన్యరాసులఁ బోసి తినఁబెట్టుదము. లేఁగల కడుపులునిండ పాలు ద్రాగింతము. గొప్ప పండుగఁజేసి కొందము.

బల—నీవేదియో చెప్పి యువ్విళ్ళూరు చున్నావు. కాని యాగార్థముల నిట్లు దుర్వినియోగపఱుప వచ్చునా?

కృష్ణ—దుర్వినియోగమేమి! దేవరాజు పేరుచెప్పి మంటలోఁ బొఱఁ బోయుట సద్వినియోగమా? మనమును మన గొల్లలందఱునుఁ మఱియు ననేకులగు బీదవారును, విప్రులును, గోవులును, సంతోషించునట్లాచరించుట దుర్వినియోగమా? పలువురు తా మొనర్చుదాని లాభనష్టముల నెఱుంగకుండ నెవ్వరో చేసిరిగదా యని తాముకూడఁ జేయుచు ననుకరణంబే యుత్తమధర్మముచే నెంతురు. కారణము లేకయే వింతగానున్న ప్రతివృక్షమునకుఁ బూజ! ఎత్తుగానున్న ప్రతివల్మీకమునకు బూజ! పనిలేక తనకేదియో దేవత యావేశించినదని వీధిలోఁ గంతులువేయు ప్రత్యాస్మాడికినిబూజ! అడవినుండి వచ్చిన ప్రతిసన్న్యాసికినిబూజ! దీనికిఁ బూజ! దానికిఁబూజ! ఎందునకిది యంతయు? లోకమంతటిలో మనగొల్లలకే యిట్టి వెఱ్ఱి యూహలు చాలఁగ నావహించినవి. నామాట నాలకించి, మీరు యాగము నీసారికి మానుఁడు. ఇతరులును మనవలెనే మానుదురు. క్రమక్రమముగా మనకులమునకున్న పిచ్చి నమ్మకము లన్నియు వదలఁ గలవు. గొల్లలు సుఖించెదరు.

సంద—ముందెవ్వరయిన మానినచోఁ దరువాత మనము మానవచ్చును.

కృష్ణ—మనము చేయునది మంచిపనియైన యెడల మన మొకరి కొఱకాఁగుట యెందులకు? పోనిండు. మీయాగసంభారముల నంతగా వ్యయపఱుపవలెనన్న నదిగో! ఆగట్టునకుఁ బెట్టుఁడు. దానిపై మనగోవులు చాలకాలము నుండి మేయుచున్నవి. కాన నట్లుచేయుట కృతజ్ఞతా సూచనంబుగ నుండు. అదియుఁగాక మనసంభారముల రసమంతయు భూమిలోఁగలయుటచే నాభూమిపై నిఁక బెరుఁగు కసవు, మఱియు మృదువుగను, రుచిగను నొత్తుగనుండును. ఆవులు బాగుగమేయును.

బల—కృష్ణా! నీకెందుల కింతనిష్టపట్టు?

కృష్ణు—నాకేమియుఁ బట్టులేదు. నన్నడిగితివి గావున నాకుఁ దోఁచి నట్లుచెప్పితిని. నామాటలు మీకు నచ్చకున్న మీరు పోయి యాగముఁజేసికొనుఁడు. నేనురాను.

బల—(నందునితో) నాయనా! కృష్ణుఁ డేకారణముననో నీయాగము కానీకుండవలెనని తలపెట్టియున్నాఁడు. అతని సమ్మతిలేక మన మది నెఱవేర్పలేమని నాసమ్మకము. పోనిమ్ము. ఈసారి మాని వేయరాదా?

నందు—నాకును వానిమాటలు సకారణముగనే కనఁబట్టుచున్నవి. అది యుఁగాక యీయాగవ్యయము చాల నధికముగ నుంటచే నది మనము భరింపలేనిదై యున్నది. కావున వీలైన నది తప్పించు కొనవలెనని నాకును దోఁచుచున్నది.

బల—కృష్ణా? నీవంతగాఁ జెప్పెదానిని మేము మాత్రము నిరాకరింతు మా! కాని గ్రామములోని తక్కిన గొల్లలలను గూడ విచా రించిగాని యిది మానరాదు. కావున నీవుకూడమాతోరమ్ము. వారితోఁగూడఁ జేరి యాలోచింతము.


నందు—ఔనది నిజమే. అట్లుచేయవచ్చును.

కృష్ణు—మేలుమేలు. నావిన్నపమును మీరాలింతురనియే యింతదూ రముచెప్పితిని. సరియే. పోదమురండు. గోపకులారా! మరల నిప్పుడే వచ్చి కలసికొందును. లేకున్న మీమందలతో బాటు నామందనుగూడ వ్రేపల్లెకుఁ దోలికొనిరండు. నామందసంఖ్య యెఱుఁగుదురుగా?

1 గోప—ఎఱుఁగుదుము. అట్లే తోలితెచ్చెదములెమ్ము.

(నిష్క్రమింతురు.)





శ్రీ ర స్తు.

శ్రీశోభనాద్రీశ్వరోపిజయతామ్.

శుభమస్తు.

గోవర్ధనోద్ధారణము.

ద్వితీయాంకము.

దేవలోకము—దేవేంద్రునిసభ.

ప్రవేశము—దేవరాజు, బృహస్పతి.

దేవేంద్రు—గురువర్యా! నాకు నేఁడేమో చాల విసుఁగుగా నున్నది. మదిలో నేమియుఁ దోచుటలేదు.

బృహ—చాలకాలమేపనియు లేకుండుటచే నట్లున్నది కాఁబోలు.

దేవేం—పనిలేకేమి? ఐరావతమునెక్కి యూరంతయుఁ బరిక్రమించితిని. తరువాత గంధర్వాంగనలచేత సంగీతము విని కొంతకాలము గడపితిని. దేవా! ఏమాలోచించుచున్నారు?

బృహ—ఏమియులేదు. మీవిసుఁగుదల యెట్లు మానునాయని యాలోచించుచున్నాను.

దేవేం—అప్సరోంగనలఁ బిలిపించి నాట్యము చేయుమందునా? ఔనది బాగుగానున్నది. ఓరీ! ద్వారపాలకా!

ప్రవేశము—ద్వారపాలకుఁడు.

దేవేం—నాట్యము చేయ సంసిద్ధలైన యప్సరస్త్రీలను ద్వారగానిమ్మ నుము.

ద్వార—చిత్తము. (నిష్క్రమించును.)

బృహ—(తనలో) ఈతనిబుద్ధి యెప్పుడును విషయలంపటమై వర్తించు చున్నదిగదా! మార్చఁజూచెదనా? ఏమో? ఏమికోపమువచ్చునో? ఐనను గురుఁడనుగదా! చెప్పిచూచెద.

దేవేం—ఏమట్లూరకాలోచించుచున్నారు?

బృహ—ఆ! వేళయున్నది? ఇదిగో! చూచుము. అప్సరలతో నాపైని నాట్యము చేయవచ్చు—కాదు. కాదు. చేయించ వచ్చును. కాని ముందేదైనఁ గొంచెముగాఁ బుణ్యగ్రంథమును జదివి కాలక్షేపముచేసిన బాగుగ నుండునేమో!

దేవేం—మీరింత తలపోసి తుదకిదియా నాకుఁ జెప్పవచ్చినది? ఏదియో పాతపుస్తకమును జదివికొనుచుఁ గూర్చుండుట, వయసు మీరిన మీబోఁటి వృద్ధులకుఁ దగినదికాని; సకల సౌఖ్యముల ననుభవింపఁ దగిన మాకుఁ దగినదికాదు అదియుఁగాక నేనిది వఱకుఁ జదివిచూడని గ్రంథములేవి యున్నవి?

బృహ—ఇదివఱకుఁ జదివియున్నను జ్ఞప్తిలేనిదానిని, జ్ఞాన బోధకముగానున్నదానిని, లేక విష్ణుకథల—

(అప్సరసలు ప్రవేశించి నమస్కరింతురు.)

దేవేం—గురువరా! ఆఁగుము. అప్సరోంగనలారా! మీశక్తికొలఁది నాట్యమాడి మమ్ము సంతోషపెట్టుఁడు.

అప్స—దివ్యాజ్ఞ ననువర్తింతుము. (నాట్యము సల్పుదురు.)

దేవేం—గురువరా! అందఱిలో నూర్వశియే బాగుగ నాట్యముచేయుచున్నదిసుమా! మీకు దేని నాట్యము బాగుగనున్నది? పరీక్షించి చెప్పుము.

బృహ—అడవిలో కుట్టులకుఁ జమవుచెప్పుకొను నాకీ విషయమేమి తెలి యును. (లేచి) రాజా! నాకు వేళయైనది. సెలవిచ్చిన—

దేవేం—(కూర్చుండబెట్టి) వేళయైనఁ దరువాతఁ బ్రాయశ్చిత్తము చేసి కొనవచ్చును లెండు. తామ లేకున్న నాకేమియుఁ దోఁచక పిచ్చిపట్టును.

బృహ—వీరలున్నారుగా?

దేవేం—వారిననైన నాకేమియు సంతోషము కలుఁగలేదు. నేనెప్పుడును జూచుచున్న నాట్యమేగదా?

బృహ—(తనలో) ఈబుద్ధియే మొదట నుండఁగూడదా?

దేవేం—అప్సరలారా! మీరిఁక నాట్యము చాలించిపొండు.

అప్సరసలు—అనుగ్రహింపఁ బడితిమి.

(అప్సరసలు యింద్రునకు మ్రొక్కి నిష్క్రమించుచున్నారు.)

ప్రవేశము—ద్వారపాలకుఁడు.

ద్వార—(తనలో) మారాజుగారేమొ కోపముతో నున్నారు.

దేవేం—ఓరీ! వచ్చి తెల్లమొగముతో నావంకఁజూచెదవేమి? ఉన్నదే మో త్వరగా వెళ్ళగ్రక్కి పోరాదా?

ద్వార—దేవా! యాగసంభారములఁ గొనివచ్చు చారులువచ్చినారు.

దేవేం—చారులు! గీరులు! అందఱకు నన్నుఁజూచుట కిదేసమయమా! వీలుగాదు పొమ్మనుము.

ద్వార—(పోఁబోవఁగా)

దేవేం—ఓరీ! ఏమి! మాటవినకయే యట్లు పరుగెత్తెద వెక్కడకు? వా రల రమ్మనుము.

ద్వార—(నిష్క్రమించును.)

దేవేం—దేవా! యాగమనిన జ్ఞాపకమునకు వచ్చినది. భూలోకమున రాక్షసబల మధిక మగుటచేత మనకు యాగ సంభారములే వచ్చుటలేదుగదా!

బృహ—కొలఁది కాలములోనే మనకష్టము లన్నియుఁ గడతేఱును లెమ్ము.

దేవేం—(విసుగుతో) ఎట్లు కడతేఱును? నీవలననా? నావలననా? మన భటులందఱుఁ బిఱికిపందలై, రాక్షసనామము వినునంతనే పునరాలోచనలేక తిరోహితులగుచుందురు.

బృహ—(తనలో) తానుమాత్రమేల రాక్షసులను బొలియింపరాదో? (ప్రకాశముగా) అన్నియుఁ ద్వరలో సరిపడునులెమ్ము.

దేవేం—ఏమి సరిపడును? అసురుల వలనఁ బ్రహారములు మనకు సరి పడునా?

బృహ—కాదు. ఆనాఁడు నీవును, నేనును, బ్రహ్మయు వైకుంఠమున కేగి యిందిరానాథునితో మన బాధలఁగూర్చి మనవిచేసికొనఁ గా, భూమినవతరించి, మనబాధల నివారింపఁజేయుమనని వా గ్దానమిచ్చి యుండెనుగదా!

దేవేం—వాగ్దానమిచ్చుటకేమి? వైకుంఠమునఁ విశ్రాంతిగ నుండక మనకొఱకై భూమిలోఁ బుట్టుట కాతనికేమి తొందరవచ్చినది? ఆయనచెప్పినట్లు మన దేవకాంతలఁ జాలమందిని మనకులేకుండ భూమిలోఁ బుట్టఁ బంపితిమిగదా! వారలెక్కడఁ బుట్టిరో యే మైరో? మనకుఁ దెలియలేదు. ఇంతకు విష్ణువు అవతరించినట్లు, మనకు వార్త రానేలేదు.

బృహ—అవతరించెనో, అవతరించునో, అల్పజ్ఞులగు మనకు శ్రీహరి లీలాచర్య లనుభవమునపైగాఁక సులభముగ బోధపడకువచ్చునా?

దేవేం—అవతరించునా! ఎప్పుడు? నినుఁబోలిన బృహస్పతులొక కోటి మందియు, ననుఁబోలిన దేవేంద్రు లొకలక్షమందియు, నిప్పటి

బ్రహ్మనుబోలిన బ్రహ్మ లోకవేయిమందియుఁ బుట్టి చచ్చిన తరువాత—నెన్నియుగములకో—ఎన్ని కల్పములకో—యవ తరించును. నీమాటలకేమి?

ప్రవేశము—భటులు.

దేవేం—ఓరీ! మన్ను తినిన పాములవలె నిట్లు నెమ్మదిగా నడచెదరేమి? ఏమివిశేషములు? త్వరగాఁ జెప్పుడు.

భటు—దేవనాథా! భూలోకమున రాక్షసుల బాధల వలన యాగ సంభారము లెక్కడను దొరకలేదు.

దేవేం—అది మన కెప్పుడు నున్నకర్మమేగదా! క్రొత్తసంగతులేమి?

భటు—శూరసేనరాజ్యంబున వ్రేపల్లెలోని యాదవులు దేవరపేర యాగ మప్పుడప్పుడు చేయుచుండుట వాడుకయైయున్నది.

దేవేం—ఔను. కాని వారును జాలకాలము నుండి చేయరైరిగా! నేననిన వారికిఁగూడ నిర్లక్ష్యము కాఁబోలు?

ఉ. ఏదియెమూలఁగాఁ బడవి ♦ నెంతయుఁ గుమ్మరి కష్టమందుచుఁ
యాదవులాలమందలను ♦ నట్టిటుమేపుచు, జీవనంబులే
మేదినిసాగఁజేయుటకు ♦ మిక్కిలిఁ గుందుదురంచు నింకనే
నాదరరీతినుంటి నిసు ♦ మంతయుజాగిఁకమీఁద సైతునే.

ఐన నేమి? ఇప్పుడైనఁ దెలివిగాంచిరికదా! ఏవీయాగసంభారములు? వానిని బరీక్షించుచునైనఁ బ్రొద్దుపుత్తము. గురువరా! సంధ్యావందనకాలమైనను నిన్నిం దాఁపి ప్రాయశ్చిత్తమునకు లోఁజేసినందులకై వీరలు తెచ్చినవన్నియు మీకిచ్చెద.

భటు—దేవా! లేవు.

దేవేం—ఏమిలేవు?

భటు—యాగసంభారములు.

దేవేం—ఓరీ! వానిని మీరుదారిలో దొంగిలించితిరి కాఁబోలును? మి మ్మోసట్ల క్షమింపను.

భటు—స్వామీ!

దేవేం—స్వామియు లేదు. గీమియు లేదు. ఓరీ! ద్వారపాలకా! ఈను ర్మార్గుల నైరావతముచేఁ ద్రొక్కించుము.

భటు—స్వామీ! మా మొఱ సాంతముగా నాలకింపవలెను.

దేవేం—ఆలకించుటకేమున్నది?

భటు—వారా యాగము నీసారిచేయలేదు.

దేవేం—చేయనిదే యాయాగప్రశంస యెందుసకుఁ దెచ్చితిరి. నన్నూరక యువ్విళ్ళూరించుటకా?

భటు—మా మనవి యొకింత శాంతముగా నాలకింపవలెను.

దేవేం—శాంతముగా నాలకింపకుండుటకు నేను ముంగోపినా? నా యందీదోషమెప్పుడు కనిపెట్టితిరి?

భటు—దేవరయాజ్ఞకు బాత్రులము.

దేవేం—కానిండు. చెప్పవలసినది త్వరగాఁజెప్పుఁడు.

భటు—వారీసారికూడ యాగముచేయుటకు సర్వమును సిద్ధము చేయుచుండిరని విని మేమాస్థలమునకుఁ బోయితిమి.

దేవేం—ఏమైనది?

భటు—వారా యాగమును జేయలేదు.

దేవేం—మఱియేమిచేసిరి?

భటు—తెచ్చిన పదార్థములన్నియు తమ పేరున సాహుతిసేయకయే, వారే తినివేసిరి.

దేవేం—ఆ! నిజముగనే...

భటు—నిశ్చయముగ.

దేవేం—(ఉగ్రుఁడయి) ఓరీ! గొల్లలారా! నాపేరునఁదెచ్చిన పదార్థము
లు మీరనుభవించితిరిగా! ఏమికండకావరము?

ఉ. పాలును పెర్గు మీఁగడలుఁ ♦ బల్మరుబొజ్జలనిండమిర్రింగి యే
కాలము నాలవెంటఁజని ♦ కర్షణకెట్టి శ్రమంబులేమిచే
జాలఁగఁ గ్రొవ్వి గొల్లలతి ♦ సాహసులై త్రిదశాధినాథులన్
దేలికఁజేసియాహుతికి ♦ దెచ్చిన ద్రవ్యములన్ హరించిరే.

వీరలకు, వీరిగోగణంబులకు నాదిపోషకుఁడ నేనని యెఱుఁగరు
కాఁబోలును? నాకాగ్రహమువచ్చినఁ దుచ్ఛులగువీరెంత! వీరిగోగణ
మెంత! రెండేండ్లు మేఘముల వర్షము గుటియవద్దనినఁ జాలదా?

క. గోవులను మేపుచోటుల
నే వర్షము గుటియఁబోవ ♦ నీకుండిన వా
రావులతో నైళంబే
చావరె యెందునను దిండి ♦ సమకూడమిచేన్.

బృహ—వారెల్లందునకు యాగము మానిరి?

దేవేం—ఎందుసకు మానిన మనకేమి? మానిరి వారి గర్వమడఁచుటకు
మనకది చాలును.

బృహ—ఇంద్రా! క్షమించి నామాట వినుఁడు. వారేదియో యవి
లంఘనీయమగు నవసరము లేనిదే యూరక మఖము మాను
దురా?

దేవేం—వారిపొట్టలఁ బోసికొనుటకంటె వేఱొక యవసర మేమున్నది?
భటులారా! వారు మానుట కంతకంటె నేమైనఁ గారణ
మున్నదా?

భటు—ఉన్నది. అది తెలిసికొనుటకే యింత తడవైనది. వ్రేపల్లెలో
గొల్లలందఱు దేవరపేర యాగము చేయుటకు సంసిద్ధులయి
యుండగా, నందుఁడను నొక పెద్దకుఁ గొడుకైన కృష్ణుఁడను
బాలుఁడు వారికేదేదియో బోధించి వారల నివారించెనఁట!

దేవేం—ఆ బాలుఁడు మాన్పించెనా? ఉన్నదియున్నట్లు చెప్పుచున్నావా? లేక నీవు మధికముగాఁ బానముచేసి నీనోటికొలఁదిఁ బేలుచున్నాఁడవా? జాగ్రత్త!

భటు—దేవా! నిజస్థితినుండి వీసమంతయిన నేవేఱుగఁ బల్కుటలేదు. ఆ బాలుఁడు చాలఁ జిన్నవాఁడెయట!

దేవేం—ఆబుసుతను చెప్పిన వారుమానిరా? గొల్లలకేమైనఁ బిచ్చిపట్టెనదా? ఆబాలుఁడు వారితో నేమని చెప్పెను?

భటు—ఆతఁడు వారితోఁ బల్కినమాటలు మేము తెలిసికొనఁ జాలమైతిమి. కాని యాతఁడు వక్కాణించిన ముఖ్యాంశములు కనుఁగొంటిమి.

దేవేం—ఏమవి?

భటు—"మనకు వర్షములు కురియుటలో దేవనాథుని సాహాయ్యమేమియు లేదనియు, వర్షమే నైసర్గికముగాఁ దనంతఁ దాఁగురియక మానదనియుఁ గావున దేవనాథునకు మఖము చేయించుట వృథావ్యయమనియు" బోధించెనఁట.

దేవేం—ఎట్లూ? కండకావరపుమాట లన్నియు నాబుసుతని నోటి వెంట వచ్చినవే! వాఁడెట్టి వాఁడు?

భటు—ఆతనిఁ జూడకుండుటచే వాఁడెట్టివాఁడో మేమెఱుఁగము. కాని యాతఁడెవ్వరిమాటయును వినక యెప్పుడును పలుగాకి పనులు చేయుచుండు నని మాత్రము వింటిమి. మఱియు యాదవులందఱకు నాతఁడనినఁ జాలభయమును గౌరవమును గూడనఁట!

దేవేం—వాఁడెట్టి వాఁడయిన మనకేమి? మనయెడల నగౌరముఁజూపియుండుటచే వారిని దప్పక శిక్షింపవలెను.

భటు—మేమెఱిఁగిన విషయము లందేదియు దేవరకడ దాఁపరాదు. నాబాలుఁడు గొల్లలకొక కొండనుఁ జూపి ఈ కొండపై మన యావులు మేయుచుండుటచే దేవనాథునికంటె నీకొండయే

మనకుఁ జాలనుపకారిగానున్నవి. కావున మీ పూజలన్నియు నిఁక నీకొండకుఁ జేయుఁడని పురికొల్పెనఁట!

దేవేం—(కోపముతో) ఓరీ! పొగరఁబోతా! నన్నింతగా నెగ్గాడితివా? ఇఁక నీపని పట్టితెదను. ఆకుఱ్ఱఁడు చెప్పినట్లా గొల్లలాకొండకుఁ బూజచేసిరా!

భటు—ఇంకను జేయలేదు. నేఁడో, రేపో చేయఁబోవుచున్నారు.

దేవేం—ఏమీ! తుచ్ఛులగు మానవుల కింత యదరిపాటా? ఇంత నిర్లక్ష్యమా?

క. పుట్టినదాది జరామృతి
నెట్టనఁబై వచ్చుదేహ ♦ నిచయంబులతో
మిట్టిపడు టేల వీరలు
మట్టించెద వీరినపుడు ♦ మనుచు నెవండో?

ఎట్లు? చూచెదఁగాక! ఓరీబాలకా! దేవేంద్రునికివచ్చు నాగ్రహము, నీవేదియోదుండగము చేసినప్పుడు నీపై వచ్చిన నీజనని కోపము వలెఁ జల్లారునది కాదుసుమా?

తే. గీ. పుల్లకో నావుతోఁకపై ♦ బొడుచుకొనుచు
"ఛ్ఛో, ఛ్ఛో, ఛో" యటంచు మునుపీవు ♦ పెచ్చుపెఱిగి
దేవనాథునికెదురుగాఁ ♦ దిరిగినావె!
పురుగు పెద్దమంటలపైకిఁ ♦ బోవుసటులు.

వర్షములఁ బట్టుమని యొక రెండేఁడు లాఁపితినా మీగోవులు మేయుటకు గడ్డిపోచ లేకుండును. అప్పుడు నీకడుపునింపుకొనుటకు వాని చన్నులలోఁ బాలు లేక, నీవు కొన్నినాళ్లాకలితో మలమల మాడినఁగాని నీయొడలిక్రొవ్వు కరఁగదు. తలపొగరు తగ్గదు. దేవనాథుఁడన నెవరనుకొంటివో? ఓరీ! భటులారా! మేఘదేవతలఁ బిలిచికొనిరండు.

భటు—(నిష్క్రమింతురు.)

బృహ—(తనలో) నేఁడీతని కేలొకో తగినకారణము లేకయే, కోపము
అతిశయముగా వచ్చుచున్నది? ఈతనివైఖరిచూడ నీతనికిఁ గొ
లఁదికాలములోనే యేదియో సంకటము వచ్చునట్లున్నది.

తే. గీ. తగినకతమింతలేకయే ♦ మిగులజనుఁడు
కోప, చింతాభయంబులఁ ♦ గూడియున్న
వాని పర్యవసానంబు ♦ లైన వెతలు
కొలఁదికాలంబులోనె రాఁ ♦ గలవు నిజము.

(ప్రకాశముగా) రాజా! పిల్లవాఁడువద్దనిన యాదవులందఱొక్క-
సారిగ నీమఖము మానుదురా? వింతగానున్నది.

దేవేం—వింతయగుఁగాక! వారు మనల ధిక్కరించుట గొప్పనేరమందు
రా? కాదా?

బృహ—వారుచేసినది గొప్పనేరమే! చాల గొప్పనేరము. కాని యా
పిల్లవాఁడు బోధించుటేమి? పెద్దవారు వినుటయేమి? చూడగా
నేదియో వింతగానున్నది. ఇదిగో! చూతుము. మనమందఱము
మనపిల్లల—మనకుఁ బిల్లలులేరుగా—లోకములో సాధారణ
ముగాఁ బెద్దవారిబోధనలు చిన్నలుఁవినుట సహజము. ఒకవేళ
నేకుఱ్ఱఁడైనఁ బెద్దలకెదురాడిన రెండుతాడనము లొసఁగి వానికి
బుద్ధితనిమాటపై వర్తించుటయా!

దేవేం—కనులకుఁ బొగరెక్కి కండకావరమున మతులుఁజెడినవారందఱి
వలె సత్పథమునఁ జరింతురా?

బృహ—అటుకాదు. దీనిలో నేదియోవిశేషమున్నది. ఇప్పుడు మీరు
విఘ్నము మాన్పించినను వర్షములేమిచే వారికి బాధ కొంతకాల
మునకుఁగాని కలుగదుగదా? కొంతకాల మాఁగి దీనియుదంత
మంతయు బాగుగ నెఱిఁగిన తరువాత నేకార్యమునకుఁగడఁగిన
నేమిబాధ యున్నది? తొందరపడిన నేదికి హాని చేయుదుమో?

ఒక్కనిపై కోపించి వర్షముల మాన్పిన యెడల లోకమున కంత టికిని హాని కలుగునుకదా? ఎలుకను సంహరించుటకు యిల్లు కాల్చుటయను సామెత భూలోకమున నున్నది.

దేవేం—కావున తమయుద్దేశ మేమి?

బృహ—మీరు యింద్రయాగము సలుపకున్న నేమి! మనకాహుతినిచ్చు వారెందఱు లోకములలో లేరు?

దేవేం—మీరు ఎప్పుడు మమ్ము విక్రమింపనీక, యిట్లేనివారించుచుం దురు. దానవులఁ జూడుడు. వారి మానసేచ్ఛలే నీతులుగను, వారి సౌకర్యములే ధర్మములుగను, విఱ్ఱవీఁగుచున్నారు గాని నీబోటి ముసలి మూల్గులనే వేదమంత్రములుగాఁ బాటించుచు న్నారా? హిరణ్యగర్భుండును, ఫాలనేత్రుఁడును, వారికిఁ బ్రత్య క్షమై వారికి వరములిచ్చుచున్నారు గాని మన దేవతలకేమైన నిచ్చుచున్నారా? విష్ణువలతటివాఁడవతారములెత్తుట వారికొ ఱకా నాకొఱకా? తుదకోడి చచ్చినఁ జచ్చిరిగాక! మనదేవత లలో నొక్కఁడైనను హిరణ్యకశ్యపుని యంత కీర్తి గడించెనా? రావణునియంత శౌర్యముంగాంచెనా? ఇప్పుడు భూలోకమునఁ దేజరిల్లు శిశుపాలునియంత పేరైనఁ బొందెనా? ఎందువలన వా రలకును మనవారికి నింత తారతమ్య మున్నది. మనవారలెటు పోయిన నేమివచ్చునోయని వెనుకాడుట చేతను, వారు వీరు లై విచ్చలవిడిగ వర్తించుటచేతను—సాహసమే యన్నిఁటికిని బ్రధానము. కావున నన్నిందుండి నిరుత్సాహపఱుపకుఁడు.

బృహ—(తనలో) ఓహో! రసము ముదురు చున్నది. ఈముంగోప మీతని నూరక పోనీయదు. ఐన నింకొకసారి చెప్పిచూచెద. (ప్రకాశముగా) రాజా! నీమేలుగోరువాఁడ నగు నామాట నింత యాలింపుము.

సీ. దేవేంద్ర! నీమేలు ♦ దినదినంబునుగోరు
గురునిమాటకు కిక్క ♦ గొనకుమయ్య
గొప్పవారలకైనఁ ♦ గొలఁదికార్యంబైన
నూహించి యొనరించు ♦ టొప్పునయ్య
కోపంబుమదిఁబూని ♦ పాపపుణ్యంబుల
దెలియ కెవ్వరికెగ్గు ♦ దలపకయ్య
చిన్నబాలుఁడుగాన ♦ శిక్షింతుమవలీల
ననినమ్మి వానిపైఁ ♦ జనకుమయ్య
తే. గీ. గొల్లకుఱ్ఱఁ డల్పుఁడెయుంట ♦ కల్లయయ్య
యేనతని నొక మిన్నగా ♦ నెంతునయ్య
యెట్టిపుట్టలో నేపాము ♦ యెఱుఁగమయ్య
యాతురతమాని లెస్సగా ♦ నరయుమయ్య.

దేవేం—ఆవెఱ్ఱిగొల్లలు మమ్ము ధిక్కరింపఁగలరా?

బృహ—ధిక్కరింపఁజాలరను కొనుము. ఐనను గొంచెమాఁగి సంగతుల నెఱుఁగుదము. ఒకవేళ నీవిప్పుడు వర్షమునిలిపినను కాలమునకుఁగాని వారికి బాధగలుగదు.

దేవేం—అట్లైన వారి గర్వప్రహరణము చేయుటకొక విధము గలదు. అనావృష్టివలన బాధ కొంతకాలమునకుగాని మానవులకుఁ దోపదు. అతివృష్టివలని సంకటము అప్పుడే తెలిసివచ్చును. కే! మేఘదేవతలు రారో?

మే. దేవ—(ప్రవేశించి) స్వామీ! ఏమిసెలవు?

దేవేం—మీరీక్షణమే మీమీమేఘ జాలములతో -ఏవి? ప్రళయ కాలమున వెడలు మేఘములన్నిఁటితో భూలోకమునఁ వ్రేపల్లెయను గ్రామంబుపై కేగి యాపల్లెయు నాపరిసరప్రదేశములన్నియును నాలుగైరావతములంత లోతుగల జలార్ణవమగునట్లుగ

నుఱుములతోఁ, బిడుగులతో, మెఱుపులతో, హిమ శిలా వృష్టిఁగురిసి యీప్రదేశమునంతను నాశము చేయవలెను. అట్లు చేసి వచ్చితిరేని మీరు కోరుకొనినవెల్ల నిచ్చి సంతోషపెట్టువాఁడ. నేనుఁగూడ నైరావతమునెక్కి మీవెంటవచ్చెద. బృహస్పతీ! తామింక నాశ్రమంబునకు విచ్చేయుఁడు.


(నిష్క్రమించును.)

బృహ—అహా! ఎంతవాఁడయిన నేమి:

ఉ. కాలము దాపురించుతఱిఁ ♦ గాంచఁడు మేలునుకీడుఁగాని, తా
మ్రోలనెవండున్యాయమగు ♦ ముచ్చటయొక్కటిచెప్పఁజూచినన్
గాలునియట్టు లుగ్రుఁడయి ♦ కట్టడిమైకముఁదిట్టు, వానికిన్
బోలినశిక్షయీదనుక ♦ బుద్ధియుఁగల్గదు కాలవక్రతన్
కీలనెదుర్కొనం జనఁగ ♦ లేదు విధాతయు వానితోతయున్.

(నిష్క్రమింతురు.)





శ్రీరస్తు.

శ్రీశోభనాద్రీశ్వరోవిజయతామ్.

శుభమస్తు.

గోవర్ధనోద్ధారణము.

తృతీయాంకము.

గోవర్ధనగిరిప్రాంతభూమి.

ప్రవేశము—కృష్ణుఁడు; 1, 2, 3, 4 గొల్లలు. కొందఱుగోపికలు.

గోపిక—ఏమికృష్ణా! నీపట్టుదల! ముసలివారినందఱను నీమాట చాతుర్యంబున నీదారికిఁ ద్రిప్పి, దేవేంద్రునిపేరఁ బెట్టవలసిన యాగసంభారముల నీగట్టునకుఁ బెట్టించుచున్నావు!

కృష్ణ—పెట్టుటకదా కావలసినది; ఇఁక నెవ్వరిపేరఁ బెట్టిననేమి? అన్నియుఁ దుదకొకస్థలమునకే పోవునుగదా!

తే. గీ. ఏరికిచ్చిననేమది ♦ యెల్లఁదుదకు
దైవసంప్రీతికరములై ♦ తనరుచుండు
నీరమేనదిలోఁబడి ♦ పాఱుచున్నఁ
గడకు సాగరంబునుజేరి ♦ కలియుఁగాదె?

2 గోప—కృష్ణా! అదిగో చూడుము. నీవుచెప్పినప్రకారము మన మం
దలన్నియు గొండచుట్టు నెట్లుప్రదక్షిణము చేయుచున్నవో.

కృష్ణు—అవును! ఆహా! వానియందము చూడుము.

సీ. సొగసైన నడకతో ♦ సుందరాకృతితోడఁ
గోమలాంగులఁబోలు ♦ గోవులవిగో!
తల్లియావులచుట్టుఁ ♦ దాండవంబొనరించి
ముద్దులొల్కెడి లేఁగ ♦ మూఁకలవిగో!
పెద్దఱంకెలతోడ ♦ పెనుమూపురములతో
బుసపెట్టిచనెడి నాఁ ♦ బోతులవిగో!
వడిమైన నట్టలు ♦ పసివాఱుగిత్తలు
రాజిల్లిలాగు గో ♦ రథములవిగో!

తే. గీ. అమలపాయసంబుల,నిండి ♦ నట్టికుక్షి
దయముఁతో నొప్పగోపాల ♦ సంఘమదిగో!
దలిత తనుమధ్యవిలసన ♦ సన్మరాళ
గమనముఁ నేగు గోపికా ♦ కాంతలరుగో!

బల—చూచితిరా! ఆయుత్సవ మంతయు నెంతసంతోష కరముగా
గిరిప్రదక్షిణముచేసి పల్లెలకుఁ బోవుచున్నదో.

3 వ గోప—ఆహా! బొజ్జనిండ తియ్యని వంటల భుజించితిమి. చల్ల
గాలిహాయిగా నున్నది. ఈపచ్చిక పట్టుల పండుకొని హాయి
గా కథలుచెప్పుకొందము.

(అందఱు పరుండుదురు.)

1 వ గోపిక—చిన్నికృష్ణా! నేనుపాయసము బాగున్నదా! లేక పర
మాన్నమా!

కృష్ణు—నీవేదివడ్డించితివి?

1 వ గోపిక—పాయసమే;

కృష్ణు—అదే బాగున్నది.

1 వ గోపిక—కాపు. మఱచితిని. నేనువడ్డించినది పరమాన్నమే.

కృష్ణు—ఔనే! జ్ఞప్తికివచ్చినది. అదే రుచిగానున్నది.

1 వ గోపిక—కల్లలమారి పిల్లడా! నేనేదివడ్డింపలేదు.

కృష్ణు—కావుననే రెంటను నాకురుచింపలేదు.

2 వ గోపిక—ఆ! ఏమీ! వడ్డించినదినేను.

కృష్ణు—ఓహో! అట్లనే! కావుననే కడుపునిండ జుట్టితిని. మా అన్నయ్యానమగుము.

బలరా—ఓయిబాబు! నాకు మాటామట కోపికలేదు. నిద్రవచ్చుచున్నది.

సుం—అవును. కడుపునిండ దినిననాకు విశేషముగ మాటాడకూడదు.

1 వ గొల్ల—కొంచెముసేపు నిద్రబోవుదము.

అందఱు—అవును. అవును. అట్టిట్లు పారలి కొంచెము కన్నుమూసినగాని ఆయాసము తీరదు.

అందఱు—అవును. ఆ! ఆ! (అని ఆవులించుచు గుట్టుపెట్టి నిద్రింతురు)

(ఉఱుములు; మెఱుపులు.)

కృష్ణు—అన్నా! లెంపు. లెంపు. గాలివాన వచ్చుచున్నది.

(అందఱు మేల్కొందురు.)

1 గోప—ఇప్పుడేగదా! కన్ను మూసికొన్నాము. ఆ! ఆ! (ఆవులించును.)

2 గోప—అప్పుడే యీమబ్బులన్నియు నాకాశము నిండినవేమి?

3 గోప—ఇంతనల్లని మబ్బుల నెన్నఁడును చూడలేదు. రాత్రివలెఁ జీఁకట్లు క్రమ్ముకొని వచ్చుచున్నవి.

కృష్ణు—మబ్బు క్రమ్ముకొనినప్పుడు చీఁకట్లు పడకుండునా? మీకెందు నకీవింత?

1 గోప—అరెరే! ఆపెను గాలి యప్పుడే ఇక్కడకు వచ్చినది.

కృష్ణు—(చప్పటులఁగొట్టి నవ్వుచు) ఓ హో హో! అటు చూడుఁడీ? గోపికల కేశబంధములు ముడివీడఁ దుమ్మెదల చాలువలె గాలి కెల్లెగురు చున్నవో?

1 గోప—కృష్ణా! నీకెప్పుడు గోపికల మెచ్చుకొను సంబరమేనా?

కృష్ణు—ఇప్పుడంతకంటె నుపద్రవ మేమివచ్చినది?

1 గోప—ఏమివచ్చినదా? అబ్బ! ఈగాలి యెంతచల్లఁగా నున్నది? పడిసీతువునందుఁ గూడ నింత చల్లదనము లేదే! దాడలాడు చున్నది.

2 గోప—(వణఁకుచు) ముందువేసవి కదాయని, కప్పుకొను కంబళుల నైనఁ దెచ్చుకొనలేదు.

3 వ గోప—అందఱమీచెట్టు మొదటి కేగుదము రండు. (లోపల నేదియో విఱిగినధ్వని యగును) అమ్మయ్యో! అంత పెద్దచెట్టే విఱిగినదే. ఏమి యీగాలి బలము!

1 గోప—మనము దానిక్రిందకుఁ బోయిన తరువాత విఱుగక ముందు గనే విఱిగినందునకు దానికొక దండము పెట్టుము. (లోపల నుఱుము మెఱుపులపడి) అయ్యయ్యో! ఈ గాలితోఁబాటు వాన కూడనా! ఇట్టి యుఱుములను, మెఱుపులను, నేనెన్నఁ డును చూడలేదే?

2 గోప—ఓరీ! మనము త్వరగా నిండ్లలోనికిఁ బోయి దాఁగికొందము రండు!

3 గోప—పాపము మన గోవులో?

2 గోప—వాని సంగతి రేపు చూడవచ్చును లెమ్ము!

కృష్ణు—స్నేహితులారా! నేనుండఁగ మీకేభయ మెందులకు? ప్రకృతి స్వభావమునఁ గాలమునకు వచ్చు వానకే మీరు తల్లడిల్లు చున్నారా? ఈవర్షమెంత సొగసుగఁ గురియుచున్నదో చూడుఁడు!

1 గోప—ఇదియేమి సొగసుబాబూ! నీకిది యొక యాటగానున్నది కాఁబోలును! మాకుఁ బ్రాణసంకటముగా నున్నది. ఓ. ఓ. చలి. చలి.

(పైనుండి చినుకులును పెద్దవడగండ్లును బడుచున్నవి.)

౨ గోప—బ్రతికియున్న బలుసాకేరి కొని తినవచ్చును. పరుగో! పల్లెకు?

(కృష్ణునుగాఁక కొందుపవారు కలవరపడుచు పరుగెత్తి నిష్క్రమింతురు.)

కృష్ణు—(నవ్వి) నేఁదలంచినంత యైనది. మంచి వినోదము జరుగుచున్నది. మఖము మాన్పించితినని కోపించి దేవేంద్రుఁడీపని చేయుచున్నాఁడు. పాపము మాగొల్లలందఱు జాళ్ళవానకు భీతిల్లి యిండ్ల కఱికినారు. వృథాప్రయాసముకాని దేవనాథుని జాళ్ళవానకాయిండ్లు మాత్రమాఁగునా? (ఉఱుములధ్వని) నిజము. అదిగో! మావ్రేపల్లెపైనే విశేషముగా జాళ్లు పడుచున్నవి. (ఆవులఱచుధ్వని) అరెరే! ఈసందడిలో నా ప్రియమిత్రములగు గోవుల మఱచితినే. అవియు జాళ్ళవానకు భయమంది యఱచుచున్నవి అకటా! ప్రాణమనిన నీజంతుజాలమున కంతకు నింత భీతి యేందునకో! (రోదనధ్వని) ఓహో! వ్రేపల్లెపైఁ బిడుగులు పడుచున్నవే! మావారే యపాయము నొంది యుండరుగదా! ఇండ్లు పోయినను మావారికి ప్రాణాపాయము గలుగకుండుగాక! ఇఁక దేవేంద్రుని యిష్టము వచ్చినట్లు జాళ్ళు రువ్వనిమ్ము.

(తెఱలోఁ గలకలము)

అరరే! చిత్రము! ఏరికి అపాయముఁ గలుగకున్నను అందఱును భీతిల్లి మావాండ్రా యిల్లుగూల నీయింటిలోను, నాచెట్టు విఱుగ

నీచెట్టుక్రిందను, నీపుట్టక్రిందను, నీపుట్టగూల నింకొక పుట్టచాఁటునకు నెట్లుఱుకు చున్నారో! వెఱ్ఱులారా! ఆ ప్రయత్నములన్నియు మిమ్ముఁ గావలేవుసుఁడీ! నాకడకు వచ్చినఁగాని మీకు క్షేమము దొరకదు.

తే. గీ. ఆపదలు గల్గునపుడు జీ ♦ వాళి యెల్ల
భీతినట్టిటు గొట్టుక ♦ పెనఁగుకంటె
జిత్తమున నన్ను నొక్కింత ♦ చింతసేసి
శరణటన్న బాధలవెల్ల ♦ సమసిపోవె.

ఓహోహో! పల్లెలోని యిండ్లన్నియుఁ బడిసమాప్తి యగుటచేఁ గాఁబోలు మాగొల్లలందఱు, వితిగి పైబడునను భయముచేతఁ జెట్ల క్రింద దాఁగనోల్లక బయలున నట్టిటు లుఱుకుచున్నారు. ఏమి వీరి యున్మాదము. పరుగిడినంతనే పైనుఁడి పడుతాళ్ళదెబ్బలు తప్పునా? ఏమీ మాయమువీరలందఱును? ఇప్పుడు వారివీరత్వమేమి పనికివచ్చును?

(లోపల) కృష్ణా! ఎక్కడనున్నావు?

కృష్ణు—వీరెవరు? ఓహో! నాగోపికలారా! ఇంతసేపటి నుండియు వీరి సంగతియే మఱచి పోయితిని. పాపము వీరు చలిలోఁదడిసి యెంత వణఁకుచున్నారో! అకటా! వీరిలో ముసలివారు కూడఁ జాలమంది యున్నారే! ఇదిగో! ఒక గోపిక యిటు వచ్చుచున్నది.

ప్రవేశము—గోపిక.

గోపిక—కృష్ణా! ఎక్కడ నున్నావు?

కృష్ణు—ఇక్కడ! ఇక్కడ! ఏమి యుపద్రవము వచ్చినది? అట్లు కేకలు వేయుచున్నావు!

గోపిక—నీవు చూచుచునే యుపద్రవమేమియని యడిగెదవా? ఇదిగో నాభుజమును జూడుము. తాటిపండంత ఱాయి పడఁగానది యెంత నొప్పుచున్న దనుకొంటివి?

కృష్ణు—ఏదీ చూడనిమ్మా! (భుజముపైఁ జేయి మోపి) ఇప్పుడేమాత్రము నొప్పిగా నున్నది?

గోపిక—మాధవా! నీవు నిజముగా మాపాలిటి దేవుడవే. నీవు చేయి మోపినంత మాత్రమున నా బాధయంతయుఁ బోయినది.

కృష్ణు—తక్కిన వారందఱు నెక్కడనున్నారు?

గోపిక—అందఱుఁ దలయొక దిక్కునకుఁ బోయి యున్నారు. కాని కొందరుమాత్రము మీతలిదండ్రుల చుట్టును జేరి మీమూలమున నింత వచ్చినదని వారిని దూషించు చున్నారు.

కృష్ణు—ఆ! నిజముగనా! మాయమ్మను, మాయయ్యను దూషించు చున్నారుగా! వారి తప్పేమున్నది? నీవిప్పుడే మఱలఁ బరుగెత్తి పోయి నేనిందున్నానని చెప్పి నాకడ కందఱను బిలుచుకొని రమ్ము. మీకేయుపాయమును లేకుండఁ గాపాడెద.

గోపిక—నీయొద్దనుండి పోయిన మఱల నాపై ఱాళ్లుపడునేమో?

కృష్ణు—ఏమియుఁ బడవు. ఒక్క పరుగునఁబోయి వారలందఱును రమ్మంటి ననుము. నాముద్దులాడివిగా! పొమ్ము.

(గోపిక నిష్క్రమించును.)

కృష్ణు—ఆట ముదిరినది. నూచి నవ్వదగిన నమయము దాటిపోయినది. వీరిని గాపాడవలసిన యదను వచ్చినది. దేవేంద్రుఁడతని పంతముఁ గెలిచెనని యువ్విళ్లూరు చున్నాఁడు గాఁబోలును. ఎట్లు? నేనుండగనే నాగొల్ల లొకనిచేత లొంగుదురా? వారి కొకనిచేత భయముకల్గునా! చూచెదగాక!

(లోపల నావులఱచు నడి)

ఓరోరీ! నాముద్దు దూడలపై నింత్తైన దయలేక కఠినశిల లెట్లు గురియించు చున్నావు! అమ్మా! నాకన్నుల పంటవగు తెల్ల యావు మొగమునుండి రక్తము కారుచున్నదే. ఱాతిదెబ్బ తగిలినది కాను! ఓ! దేవేంద్రా! ఇంక నీగర్వభంగము కాగలదు.

(ప్రవేశము—గొల్లలు, గోపికలు, బలరాముడు, నందుడు.)

బలరా—తమ్ముడా! నీవుచేసిన దాని పర్యవసానమును జూచితివా?

నందు—కుమారా! దేవనాథుని కాగ్రహము వచ్చునని నేను ముందే చెప్పలేదా!

1 గొల్ల—మేమిప్పుడెందుఁ బోయెదము?

2 గొల్ల—ఈరాళ్ళవానలో బ్రతుకుట యెట్లు?

గోపికలు—మాధవా! మాగతి యేమిచెప్పెదవు?

కృష్ణు—అఁగుడు! అఁగుడు! అందఱొక్కసారిగా నన్నడిగిన నేరికి బదులుచెప్పువాడను?

బలరా—మేమందఱ మొక్కసారి రాళ్ళదెబ్బలు తినలేదా?

కృష్ణు—కొంచెమాఁగుడు! భయమేమియు లేదు. ఈవర్షమిప్పుడే తగ్గిపోఁగలదు.

(రాళ్ళవాన పడుచున్నది.)

గొల్లలు—అమ్మయ్యో! రాళ్ళవాన మాపెంటాడుచున్నది. బాబో! ఈదెబ్బలకుఁ దాళలేము. దేవుడా! ఇంకెంతైన బ్రతికిపోయెదము.

(గోవుల యార్పులు)

బలరా—కృష్ణా! ఏమి యూరకున్నాడవు?

గోపికలు—స్వామీ! మమ్ము రక్షించుటకిదియే సమయము!

కృష్ణు—అన్నలారా! అక్కలారా! భయమందకుడు. ఓరీ ఇంద్రా! కృష్ణుని కడనున్న గొల్లల నొంచుట సులభ మనుకుంటివేమో పొరఁబడితివి?

శా. ఓరీ! గొల్లలు వెఱ్ఱిగొల్లలని నీ ♦ వుద్రేక సంరంభివై
కారుణ్యంబును మాని వృద్ధజనులుం ♦ గాంతామణుల్బాలురుగ్ర
ఘోరాశ్మంబడికుంద; భీతిఁగలఁగన్ ♦ గోయూథముల్; రాళ్ళవా
నై పై రువ్వఁగ, భవదీయమేఘవితతిం ♦ బంపించితే! దుర్మతీ!

ఉ. పంపిన నీదుమేఘము ల ◆ పారముగా శిల లెన్నొ మాపయిన్
నింపినఁ, గాఱుచీఁకటులు ◆ నిండినఁ జేరి మహాబలంబు బ
ల్తెంపుగవీచినన్, యశని ◆ తీవ్రతతో పయినామచున్న మా
కొంపలు గూలిపోయినను ◆ గొల్లలు లొంగరు నీకు నింతయున్.

చ. బలముగలాఁడ నంచు సుర ◆ పట్టము నొందినరాజ నంచు, నా
పిలుపున నెల్లలోకములు ◆ భీతిఁ గలంగెడునంచు, వజ్రముం
గలుగు నటంచు నీవ్రకము ◆ గర్వముతోడఁ దలంచితేమొ! నా
చెలులగువీరి నేమియును ◆ జేయఁగఁ జాలవు నీబలంబునన్.

శా. లేరే, యింద్రులుమున్ను, దేవతలఁ బా ◆ లింపంగ? యాగాళిఁగ్రై
కోరే! వారలు నీవలెన్ జనులపైఁ ◆ గోపించి, యేపాప సం
చారం బెర్గనిగోగణంబుల వడిన్ ◆ జంపంగ రాలుఁద్రివ్వఁగా
కారిల్లెన యెఱుఁగనే సురపురీ ◆ రాజేంద్రులం జెప్పుమా.

ఉ. నాయెడఁ గోపమూని సుర ◆ నాథుఁడవయ్యును నన్ను నేమియున్
జేయఁగలేక దీనులగు ◆ చిన్నల వృద్ధులఁ జూచి వీరిపై
నేయఁగఁబూనినా వహహా! ◆ యేమని చెప్పుదు నీదు శౌర్యమున్,
న్యాయము, దోషి నవ్విడచి ◆ యంపఱ నేచుచునుండఁ బాడియే.

ఉ. గొల్లల నొంపఁజాలితివి ◆ కోరికదీరెఁగదా యటంచు నీ
వుల్లసమాడకేనిచట ◆ నుండఁగ గొల్లల కెగ్గురాదు వే
పల్లెయు, నింట్లుఁ బోయినను ◆ భద్రముపేసెదఁ జూడు వీరి, నీ
వెల్లియు నాపయిం గురియు ◆ మిచ్చ తెఱంగున రాలవానలన్,

(వెనుకకుదిరిగి తనవారినిజూచి.)

తే. గీ. భయముఁ జెందకుఁడింక మీ ◆ పయిని రాళ్లు
గురియునంచు నేనిదిగో యీ ◆ గిరివరంబు
నెత్తిగోవులకును మీకు ◆ నెల్లరకును
బట్టుఁ ఖాఁడను దగునాత ◆ పత్రముగను.

రంపు, నాతోడరంపు. నేనుండ మిమ్మెవ్వరేమి చేయఁగలరు?

బలరా—తమ్ముఁడా! ఏమనుచుంటివి? ఈపర్వతమునెత్తి మాకు గొడుగుగాఁ బట్టెద ననియా?

అందఱు—మాధవా! మముఁ ద్వరగా నెందైనఁ గొనిపొమ్ము. ఈరాళ్ళ దెబ్బలకుఁ దాళఁజాలకున్నాము.

కృష్ణు— వేఱుగా శంకసేయక నాతోడరంపు. (పర్వతమును సమీపించి) పర్వతరాజమా! నీవిన్ని దినముల నుండియు మాగోవులకు వలయునంత కసవు నిచ్చుచుండుటచేతనే గాక, మీపర్వతకులమున కంతకును శత్రువగు దేవేంద్రుడు నావారిని నిలువనీకుండుటచే నీయుదనున నీవు తప్పక మాకుఁ దోడ్పడి యుపయోగకారి వగుదువుగాక!

తే. గీ. గిరివరా! రాళ్లుమాపైని • గురియుచుండ
నేను నిన్ను చిత్రంబుగా • నెత్తుచుంటి
చలనమందకే కెంగేలి • చివర నిలిచి
హిమశిలల నాపికై లాస • సమతగనుము.

(గోవర్ధనము నెత్తుచున్నాడు.)

సంప—మన కృష్ణునికేమైనఁ బిచ్చిపట్టినదా! ఇదేమిపర్వతము నెత్తఁబోవుచున్నాడేమి? ఆ! ఆ! ఆ! అట్లు నిజముగా నల్లలనాడి లేచునది పర్వతమేనా! ఆ! ఆ! నాకన్నులు సరిగాఁ జూచుచున్నవా? నాకుఁగూడ మనోభ్రాంతి కలుగలేదు గదా!

(అందఱు నాశ్చర్యమునుఁ బొందుచున్నారు.)

బలరా—మనము చూచునదంతయు నిజమే! మనల రక్షింప భగవంతుఁడగు శ్రీకృష్ణుఁడిట్లు చేయుచున్నాఁడు. సందేహింపకుఁడు. మొదట నామహాత్మునికి నమస్కారీ మొనర్పుఁడు.

(అందఱు జాగిలఁబడి మ్రొక్కి లేచుచున్నారు.)

కృష్ణు—నాగోపకులారా! వెలుపల నింక నాలసించినచో మీాపయిని రాళ్లు మఱియుఁబడును. తడయక లోపలికి రండు.

నందు—నాచేతులపై బెరిగిన చిన్నికృష్ణుఁడే యీపని చేయుట! ఓరీ! రామా! నీబుద్ధికూడ భ్రమఁ జెందలేదుగదా!

1 గొల్ల—ఆపెద్ద గట్టంతయు మాకృష్ణుని చిటికెనవ్రేలిపై నిలిచి యున్నదే!

గోపి—చూడు మాపర్వతమెట్లు కదలక నిలిచియున్నదో!

నందు—మన చిన్నికృష్ణుఁడే!

కృష్ణు—మీారింకను వెలుపల నిలిచెదరేల? దీనిక్రిందకు రండు. బాలుఁడనై బలముచాలక దీనిని మీాపై విడిచెదనేమోయని భయ మందుచున్నారేమో? ఆసందియము వలదు.

శా. "బాలుండీతఁడు కొండదోఁచి మహా ♦ భారంబు సైరింపఁగా
జాలండోయని దీనిక్రింద నిలువన్ ♦ శంకింపఁ గాఁబోలదీ
శైలాంభోనిధి జంతుసంయుత ధరా ♦ చక్రంబుపైఁబడ్డ నా
కేలల్లాడదు బంధులార! నిలుఁడీ ♦ క్రిందం బ్రమోదంబునన్"

(భాగవతము)

అన్నా! నీవేగి గోవుల నీక్రిందకుఁ దోలుకొనిరమ్ము. అందఱు నాకడకురండు. (అందఱుఁ బర్వతముక్రింద కేగుచున్నారు.)

గొల్లలు—ఆహా! ఇక్కడ యెంత హాయిగానున్నదో!

ముసలిగొల్లలు—వెచ్చగనున్నది.

1 గోపిక—ఇఁకనిక్కడ భయములేదు.

2 గోపిక—అమ్మయ్య! హాయిగనున్నది. నిద్ర వచ్చుచున్నది.

1 వ గొల్ల—అవును ఈవానలో వెలుపలకు పోలేము.

2 వ గోపకుడు—ఇక్కడనే నిద్రపోవుదము.

అందఱు—అవును. పరుందము.

(అందఱు శయనించి నిదురింతురు.)

దేవేం—(తీవ్రతతో ప్రవేశించి.)

మంజరీద్విపద.

భూనభోంతరమెల్ల ♦ పూజ్యమౌననుచు
నేమసముద్రంబు ♦ లేకమౌననుచు
ముమ్మర గోపకుల్ ♦ మూఁడులోకములు
జలమయంబై సూర్య ♦ చంద్ర నక్షత్ర
వితతి పెన్నీటిలో ♦ వెతలందుననుచు
భీతిల్లి భ్రమజెంది ♦ బెదరి యీగొల్ల
లెల్లతల్లడమంద ♦ యీపర్వతములు
మారుమ్రోగంగ; నీ ♦ మహికంపమొంద
విద్యుత్ప్రకాశము ♦ ల్వెలిగి యీజనుల
సంధులఁజేయుచు ♦ సంతటనిండు
సూర్యతేజమువోలె ♦ చూడంగలేని
జీవరాసులనెల్లఁ ♦ జీకాకుపఱుప;
"ఫెళు ఫెళ్లు" మనియొక్క ♦ పెట్టునభూమి
గోళంబుపగిలెనా ♦ ఘోరార్తినంది
యాభీరజనులెల్ల ♦ సడలియార్వంగ;
పిడుగులు పడుసంత ♦ పెద్దయుఱుములును
వ్రేపల్లెవారికి ♦ వెఱపుగల్పింప;
పంతలోఁజీకటి ♦ యతిసాంద్రమగుచు

పరిసరారణ్య భూ ♦ ప్రాంతముల్ గ్రమ్మె;
గోవులార్చుచువచ్చి ♦ గోష్ఠముల్ దూర
మంచురాల్వానయు ♦ మబ్బులుమెరపు
లశని తేజంబులు ♦ నంధకారంబు
ముప్పిరిగొన్న యీ ♦ గొప్ప మేఘముల
బలముతోఁ బుగ మహా ♦ బలుఁడైన వాయు
దేవుండ! నీవునీ ♦ ధీరతఁజూపి
ఘోరవాతాహతి ♦ కుధరంబు లదరి
చలియింప నిచ్చటి ♦ సకలభూజములు
గూఁకటివేళ్ళతోఁ ♦ గూడి కూలంగ
శిలలు వెండాకుల ♦ పలెన పై కెగయఁ
నీగిరిగుహలన్ని ♦ యెనసి ఘోషిల్ల
యాభీరజనముల ♦ యాపల్లెయంత
ధూళిలోఁగలసి యు ♦ ద్ధూతమైపోవ
నీవఁగావలయును ♦ 'వెఱ్ఱిగొల్లలను
వారియావులను, వే ♦ పల్లెయు, మేఁత
బయళులు, సర్వంబుఁ ♦ బ్రబలుఁడా దేవ
నాథునియాగ్రహా ♦ నలమునఁగూలు
దుష్టకీటకములై ♦ దురపిల్లవలయు
నెల్లలోకములేలు ♦ నింద్రునినన్ను
తేలికపఱచి మ ♦ త్తిలియున్న గొల్ల
బాలుఁడీవానలోఁ ♦ బడకుండవలయు
వజ్రిపంతముదీరి ♦ వరలంగవలయు

(అటు నిటుఁ జూచి) ఇప్పుడు నాకు సంతోషముగా నున్నది. మనసు కుదుటఁబడినది. గోస్తనముల గుంజుకొని బ్రతుకు నీయాభీరు లఁట! నన్ను ధిక్కరించి బ్రతుకుటయట! ఎక్కడఁజూచినను వారలలో నొక్కఁడయినఁ గనబడకుండ నాశనమై పోయిరి. మేలయ్యె. (గోవర్ధన పర్వతమును జూచి) ఆ! ఇదియేమి? ఈపర్వతము నిజముగాఁ గదలు చున్న దేమిఁ కోపావేశములో నేఁజెప్పినట్లుగ, గాలిదేవుండీ పర్వతముల తోఁబాటుగఁ గులపర్వతములఁగూడఁ గదలించుచున్నాఁడేమి? గొల్లల శిక్షించుట తప్ప యది నాపనిగాదే! ఎలుకను బట్టుటకుఁ గొండ త్రవ్వ టయా! ఓహో! ఇదేమి? ఈపర్వతముక్రింద గుహలో నెవ్వరో నరు లున్నారు. గొల్లలే! నన్నుఁ దప్పించుకొనుటకీక్రింద దాగియున్నవారు గొల్లలే! ఆ! ఎట్లు వారందఱును, వారిమందలన్నిఁటితోఁ గూడ నిందే యున్నారే! ఈపర్వతము క్రింద యంత పెద్ద గుహాయున్నది. కాదు. గుహకాదు. గుహకాదు. నేను పర్వతముల కన్నిఁటికి శత్రువు నగుట చేత నాకెదురై, వారినిఁ బోషించుటకీ గట్టుపైకెగిరి, వారిపై రాళ్ళఁ బడనీక కాపాడుచున్నయది. అదియెట్లు? ఎగురుట కాకొండ కేమైన ఱెక్కలున్నవా? మైనాకమొక్కటితప్ప తక్కినవన్నియు నాచేఱెక్కలు గొట్టఁబడి యుండలేదా. చిత్రము. (బాగుగఁ జూచి) అరే! ఆశ్చర్య ము! ఇంతపర్వతమును నిజముగా నాచిన్న బాలుఁడే యెత్తియున్నాఁడా? నాకనులు భ్రమచెందలేదుగదా? ఒక్కటికాదు. రెండుకాదు. వేయి కన్నులు; అన్నియు మోసపోయియుండవు. ఔను నిజమే! నన్నుధిక్క రించిన ఆబాలుఁడే యీకొండనెత్తి పట్టియున్నాఁడు. ఔరా! వీఁడొక మాయావియగు రాక్షసుఁడు. కాకున్న నీకొండ నెత్తిపట్టఁగలుగునా? కాని నేను వీనినింతటితో విడిచితినేని నేఁజేసిన యీప్రయత్నమంతయు నేమిప్రయోజనము? ముల్లోకములవారు నన్నప్పుడు "గొల్లల కోడిపో యిన యింద్రుఁడీతఁడే" యని గేలికొట్టరా! తప్పక వీనిపనిఁబట్టిగాని మ ఱల నేను స్వర్గమునకుఁబోవను. ఐన నింతపనిజేయుచున్న యీబాలుఁ డెవ్వఁడో ముందెఱుంగవలయును. కావున వీనితో మాటాడి, శిక్షింతును. (దగ్గరజేరి)

శా. ఓరీ! బాలక నీవెవండవు?

కృష్ణ— ,, ,, ఇట నీ ♦ వోగోరి, యంచెల్లరన్
జీరన్ వచ్చెదు నీవెవండవు?

ఇంద్రు— ,, ,, అమర ♦ శ్రీనేలి లోకాళి, నా
పేరేవిస్న గలంగు నింద్రుడను—

కృష్ణ— ,, ,, నే ♦ బెంపైన గోవర్గమె
వ్వారింగోరక మేపి యీయడవిలో ♦ వర్ధిల్లుగోపాలుడన్.

దేవేం—ఎట్లు? "ఎవ్వరినిగోరకయే నీవీయడవిలో గోవులమేపుదువు"గా
నాయాజ్ఞ లేకయే, చేయుచున్నావుగా? ఏమి నీగర్వము!

సీ. ఓరి? నీపేరేమి? ♦ ,, ,,

కృష్ణ— పేరులెన్నియొ వేలు
గలవందులో నేది ♦ గావలయును?

దేవేం—(తనలో) ఆ! ఏమి వీనిపొగరు?
నీనివాసం బేద ♦ ,, ,,

కృష్ణ— ,, నిఖిల జగంబుల
జెలగుదు నాకొక్క ♦ నెలవులేదు

దేవేం— జనకుడెవ్వడునీకు ♦ ,, ,,

కృష్ణ— ,, ,, జనులకే జనకుడ
గాని నాజనకుండు ♦ గలుగడెందు

దేవేం—ఏమి నీతలబిరుసుదనము?
,, ఏరుచెప్పిరినీకు ♦ నీగర్వవాక్యముల్?

కృష్ణ— ,, చెప్పెదనేనాకు ♦ జెప్పరెవరు

దేవేం— ,, నెత్తికెట్టితివేల ♦ యీకొండనీరీతి?

కృష్ణ— ,, గోవుల గొల్లల ♦ గావగాను

దేవేం—,, అట్లొనర్చుటనాకు ♦ సహితము చెలు(గనే!

కృష్ణ— ,, యెఱిగి యేచేసితి ♦ నేమిభయము

దేవేం—తే. గీ. దేవనాథుఁడు కోపింప ♦ దేవగణము

భయమునఁ జెడి నీకేల ♦ భయములేదు?

కృష్ణ— నాకునేనాథుఁడను ♦ వేఱునాథుఁడెవఁడు

నన్ను భయపెట్టఁగాలేరు ♦ సమ్మునిజము.

దేవేం—ఓరీ! వదరుబోతా! అమరేశ్వరుండ నగు నన్ను నల్పునిగా నెంచితివా?

కృష్ణ—కాని, గొల్లకుఱ్ఱనికంటె నెక్కుడువాఁడవు?

దేవేం—నేననిన నీకింతయైన లక్ష్యము లేకున్నదే! ఓరీ! యాగముమాను మని వీరినేల బోధించితివి?

కృష్ణ—ఏలబోధింపఁగూడదు?

దేవేం—(తనలో) ఓహో! ఈనీచుఁడు నేనేమడిగినను సరియైనయుత్తర మీకున్నాఁడే? వీనితో నిఁక సామవాక్యములు పనికిరావు. (ప్రకాశముగా) వాచాటా! నేనిప్పుడీ పర్వతము నీచేతినుండి యూడఁబెఱికి యావలవైచి యప్పుడు రాళ్ళు మఱింత నీపైని నీవారిపైని గురియించిన నేమిచేయఁగలవు?

కృష్ణ—ఏదీ! మొదట నీగట్టు నాచేతినుండియెత్తుము. చూతము.

దేవేం—ఆ! నన్నింక నధిక్షేపించు చుంటివిగా? ఇదే నీపొగరడంచెద. (గట్టునెత్తబోఁగా నదికదలకున్నది) ఏమి యీగట్టు! నాకును గదలుటలేదే! "గొల్లవానికున్నంత బలమైన నీకులేద" ని నన్నెవ్వరు నవ్వరా! ఈపూని కనింతటితో విడువను. ఓరీ! నీవు బాలకరూపధారివగు మహారాక్షసుఁడవు. కాని నాయాగ్రహానలమున కాఁగలేవుసుమా! పర్వతమునెత్తఁజాలకున్న నావజ్రాయుధముతో నిన్నును నీవెత్తినట్టి యీగట్టును వ్రక్కలగునటు

లేసిన నేమిసేసెదవు? (వజ్రాయుధముతో నటుల బోగా నంత యుం జీకటియగుచున్నది. రాళ్ళవాన గాలి నిలిచిపోవును).

(శ్రీకృష్ణాదులపై తెఱదిగును).

దేవేం—(తూలుచు వెనుకపడి) ఆ! నిజమా! కల్లయా! కలయా! మాయయా! మర్మమా! యంత్రమా! తంత్రమా! నిజముగా నాకు జ్ఞప్తికివచ్చు దుండగములన్నియు నేనేచేసితినా? శ్రీకృష్ణావ తారతేజుఁడగు జగన్నాయకున కింత యొగ్గుదలఁజేసినది నామన సేనా? ఇతరులదా? లేక యిది యంతయు వట్టి భ్రమయా? కాదు. కాదు. నిజమే. మాయయ్యను దూషించినదీ గర్విష్ఠి వదనమేనా? మానాథునకెదుటఁ జాగిలిపడక మొండికొయ్యయై నిలిచినదీ దుష్టతనువే? ఆతనిపై రాళ్ళుగురిపించినదీయింద్రుఁడే? మన్ను నెన్నియోసార్లు కాచిన మహాత్మునిపై వజ్రము నెత్తిన వీకృతఘ్నుని హస్తములే? అవును. అవన్నియునీనే! అదుష్టుఁడు; ఆద్రోహి; ఆకృతఘ్నుఁడు; ఆపాపి; అనీచాతి నీచుఁడీ యింద్రుఁడే; బృహస్పతీ! నీమాటనైన నేలవినకుంటిని? విని యుండిన సర్వేశ్వరునకింత దగ్గఱగవచ్చియు, దూరమైయుండనే! పాదములఁబడి పూజలొనర్ప సమయమువచ్చినను, దుష్టరాక్షసునివలె నాతనిపైఁ జేయియెత్తి యుండనే? ఏలవిందును? నాపాపు కోపము నాతల నావరించియుండ, గురుండవగు నిన్ను ధిక్కరించి పంపుదునుగాని సద్బోధనల విందునా? మేఘదేవతలారా! మీరు నేఁజెప్పినట్లేల చేసితిరి? మీకైనఁ దెలియ లేదా? నేఁజెప్పినట్లు రాళ్ళఁ గురియకున్న, నేను మిమ్మేమి చేసి యుండఁగలను? మీకు నిజమగు నధికారి యీయయ్యయే కదా! ఔను? నాకర్మమిట్లుండ మీరేల యన్యథా వర్తింతురు? వజ్రాయుధమా! నేనిన్ను నాస్వామిపై నెత్తినను, ఆతనికేహానియుఁ జేయకుంటచే, నీవు నాకు షన్మిత్రుండవుసుమా? నీమేలెప్పుడును మఱవను. ఛీ! నిముంబోగను

చున్నాను. నీవు శ్రీకృష్ణపరమాత్మకు హానిచేయఁగలవాఁడవా
వా? ఎట్లు! నినుబోటి వేనకోటియైన నాతని కొనగోటినంటఁ
గలవా? అట్లు నిన్నెత్తినప్పుడు పాపినగు నన్నేల తెగనటుకలేదు?
ఛీ! నీవు నాకు మిత్రుఁడవు కావు. శత్రుఁడవే. గోవర్ధన పర్వత
మా! నీవతిపుణ్యుఁడవు. పూజ్యుఁడవు. నాకుఁ బరమ మిత్రుఁ
డవు. శ్రీపతి కెంగేలిపై నిలుచు భాగ్యమున్న కొండలకబ్బునా?
అతనిని, అతనికిఁ బ్రియులగు గోపాలురను, గోవులను గాపాడు
పుణ్యమన్న రాళ్ళకుఁ బట్టునా! నేనిన్నాతని చేతినుండి యూడఁ
బెలుకఁ జూచినప్పుడు నీవు నాచేతికి రాకుంటచే నాకుఁ బరమ
మిత్రుండవు. అయ్యో! నాకు హానికున్న బుద్ధియైన లేకుండ
గదా! నేఁ గురిపించిన మంచురాళ్లామహాత్ము నేమిచేయఁ జాలు
కున్నను, నాతని గోవులను, గోపాలురను నెంతగా బోధించి
నవో! అందుచేత నాపై నాతని కెంతయాగ్రహము వచ్చెనదో!
అక్కటా! ఈపాపమునకు నన్నాతఁడు క్షమించునా? ఈదుష్టుని
దండగమును మదిలో నెంచకుండునా? అయ్యో! నా పరమా
త్మయే కోపించిన నాకింక నేదిదిక్కు? ఏది మార్గము! ఏది స్వ
ర్గము! ఏది దేవేంద్రత్వము! మాయయ్య ననురక్షింపనన్ను? నవ
న్నియుఁ గాల్పనా? ఇఁక నాకిన్నియు నెందులకు? హా! దేవ
దేవా!

ఉ. కన్నుల మాయ గప్పికొనెఁ ♦ గర్మవశంబున నిన్ను, శ్రీశ, నా
పన్నశరణ్య, దీనజన ♦ బాంధవ, గానక ద్రోహబుద్ధినే
నెన్నియొయొగ్గు లాడి; మఱి ♦ యింతయుఁ జేసితి నిట్టిపాపినన్
మన్ననసేయు మంచడుగ ♦ మానస మొప్పదిఁకేమి సేయుదున్?

చ. చలఁగిన గర్వభారమునఁ ♦ జిత్తమువందున మేలు కీడులరి
జెలియక చేసినాఁడ, నవి ♦ ధేయుఁడనై కడుఁగొప్ప నేరముల్
దలఁపకువానిఁ గోపమున ♦ దండన కర్హుఁడనౌదు, కానినీ
వలుగక నన్ క్షమించి మహి ♦ తొందిక నన్ను బ్రోవరాఁగదే.

ఉ. పతితముఁ బూని నీయెడలఁ • బాపము నింతఁగఁ జేసినాఁడ, నా
వంతయు సిగ్గు లేక కను • వంచనఁ జేసియుఁ గావుమంచు నిన్
జింతన యెట్లు చేసెదనొ • చెప్పఁగఁజాల మహాత్మ ద్రోహినై
యెంతయు భీతిఁగొన్న సుతు • నెవ్వఁడుఁగాచును తండ్రి నీకెసన్.

శా. దేవద్రోహము భూమినెల్ల జనులుం • దేవేంద్రుఁడుం జెప్పు, సం
సేవల్ ప్రాలఁగ నాకె చేయఁగను నేఁ • జిత్తంబులో నేర్పుగా
దైవంబే మఱి లేదటంచుఁ దలఁచన్ • దర్పించి, యజ్ఞానినై
భావంబందున నిన్దలంపని మహా • పాపుండనైతిం గహా!

ఉ. నిన్నుఁ దలంపకుండ దన • నేర్పును లావుఁ దలంచి, గర్వమ
త్తోన్నతుఁడై స వాఁడెవఁడు • నుద్ధతి నేపనిఁ జేయఁబూనినన్
సన్నుతిఁ గాంచనేరఁడఁట, • సారసపత్ర విశాలనేత్ర! ని
న్నెన్ని యొసప్ప వేగ నుతి • కెక్కను మూఁడు జగంబులందునన్.

ఉ. నాదురదృష్ట మీతెఱఁగు • నన్ గరువంబున నన్ను మాఁపటన్
సాదరమూర్తివై సుచ • యంబును బ్రోవఁగ, దాసపాపనిన్
భేదముఁ జేసినట్టి దయ • పెంపును జ్ఞాపకముండకుండ, నన్
వాదవఁ జేసితేనసుము • పాపవినాశన! భక్తపాలనా.

తే. గీ. అది సోమకాసురుఁడు తా • వేదములను
గొని, సముద్రంబులో డాఁగఁ • జని నిశాటుఁ
జంపి వాణీశునకుఁ దొల్లి • చదువు లిచ్చి
నట్టి మీనరాజము నెంతు • నధికభక్తి.

ఆ. వె. పాలసముద్రమునందుఁ • బడి మున్ను మంథర
గిరిని మోసి మమ్ముఁ • దరువనిచ్చి
యమృతమును జయంబు • నమరుల కిచ్చిన
కూర్మనాథుభక్తిఁ గొలుతు • నెపుడు.

సీ. లానితనీలరో • లంబవేణీభార
మిరుల దిక్కులనిండఁ • బఱగఁజేయఁ
గలితవాల్గన్నుల • చలన విలాసంబు
ధీరుల మతులన్ని • సీరుపఱప
లలిత వాక్చాతురీ • విలసనంబాకొన్న
జనుల వశ్యులఁజేసి • కొని చెలంగ
మృదుల పాదద్వయ • సదమల తేజంబు
పల్లవారుణకాంతి • బారఁదోల

తే. గీ. సొనిసొమ్మవంబును గాంచి • మానసముల
వేఱుతలఁపక ముల్లోక • వితతి మూఢ
సమృత మమరులకును బంచి • సట్టి, రుచిర
దివ్యతరమూర్తి మోహినీ • దేవిఁ దలఁతు.

మ[illegible]

ఘోరాశీతిల వెల్ల మున్నతి • దారుణ ప్రళయంబునన్
ఘోరంపమా జలరాశిలోఁబడి • క్రుంగ ధారుణినెత్తి యా
సూ[illegible]దనుజేంద్రునిన్ • దనగొప్ప కోరలఁ జీల్చు[illegible]
బో[illegible] సూల్చినసూకరేశ్వరుఁ • పూజ్యబుద్ధిఁ దలంచెదన్.

సీ. నేత్రద్వయమునుండి • నెగడుకోపారుణ
కాంతికి రాక్షసుల్ • గడు వణంక
వక్రదంష్ట్రాంచిత • వదనగహ్వరఘున
గర్జనంబులకు జ • గంబు గదల
శితనఖపంక్తి కో • ణత మిగుల, రాక్షసే
శ్వరరక్తధారల • వరుసఁ గురియ
జంఘుపరిచ్ఛేదంబు • సంహృతాసుర నాథ
ఘనకళేబరభార • మును వహింప

తే. గీ. బాదపల్లవములచెలువ్ ♦ బాలకుపకు
నమితభక్తి ప్రభావంబు ♦ నంత దెలుప
బ్రిహ్మరుద్రాదిసురలకు ♦ భయముదోఁప
నసురఁదున్రించిన నరసింహు ♦ నాత్మ నెంతు.

సుగంధివృత్తము.

జయము నంది మమ్మ్మల బలి ♦ చక్రవర్తి స్వర్గమున్
భయములేక యేలుచుండ ♦ భంగపెట్టి యాలినిన్
రయముగాను గిన్రిందలోక ♦ రాజ్య మేలఁబంపె. యే
దయను వామనుండు బ్రోచెఁ ♦ దలఁతు నట్టికూరిమిన్.

ఉ. క్షత్రియుఁ డెవ్వఁడో పితరుఁ ♦ జంపె నటంచును గోప మూనియా
క్షత్రియు లందఱన్ వెలఁగి ♦ సంహరియించుచు, స్వర్గభూమికిన్
క్షత్రియమూర్ధకోటి వరు ♦ సం బలుమెట్లను గట్టినట్టి యా
క్షత్రియహంత నెంతు నతి ♦ సాహసు భార్గవ రామనామకున్.

మాలినివృత్తము.

భానుకులంబునన్ బుట్టి ధరాసుత ♦ భార్యగఁ గైకొని, తండ్రి నిజా
జ్ఞానయు నిల్పఁగఁ గాఢవిం జని ♦ యుంగసఁగోల్పడి దానవులన్
వానరవీరుల సాయముతో ధర ♦ వాలిఁగఁ దున్మి, నిశాచరులన్
బూని ముదంబునఁ దేల్చిన రాముని ♦ పూజిత నామము నెంతు ముదిన్.

సీ. దేవకీవసుదేవ ♦ దివ్యపుణ్యఫలంబు
నందయశోదాభి ♦ నందనంబు
వరమునిమానస ♦ పంజరకీరంబు
వల్లవీజననేత్ర ♦ వైభవంబుఁ
గలుషరాక్షసమత్త ♦ గజసింహరాజంబు
దివిజహృత్సారసేం ♦ దిందిరంబు
సజ్ఞానకానన ♦ హరణాగ్నితేజంబు
పుణ్యజనాళీప్ర ♦ పూజితంబు

తే. గీ. నయిన కృష్ణావతారము ♦ నందు నున్న
నిన్ను నెఱుఁగంగలేక యే ♦ మన్ననలను
జేయకుండఁగ నేరముల్ ♦ చేసినాఁడ
ఘోరగర్వాంధకారసం ♦ చారినగుచు.

మహాత్మా! ఆపద్బాంధవా! శాంతగుణప్రధానా!

ఉ. క్రూరులఁ బాపి సజ్జనుల ♦ కుం దగు మేలొనరించి కావఁగా
ధారుణి నెత్తి తిన్నయన ♦ తారము లింక మరెన్ని యెత్తెదో
నేరెఱుఁగంగలారు భవ ♦ దిచ్ఛ తెఱంగు నెఱుంగఁ జాలఁగా
నేరరు బ్రహ్మరుద్రు లిఁక ♦ నేనన నెంతటివాఁడ మాధవా!

చ. నిరతము ధ్యానయోగమున ♦ నిష్ఠమెయిం జరించుమహాత్ములే
నెఱుఁగరు నీమహామహిమ ♦ నెప్పుడు నాలుగు బిడ్డలుఁగాఁ ఘనో
బంధముచు నాకభోగముల ♦ నంది మదాంధతఁ గూరికి ఘోరసం
సారపు సాగరంబునను ♦ సాగెడి నే నెఱుఁగంగ నేర్తునే

కావున, నోయార్తజన దోషనివారకా! నామనవి నాలింపుము.

చ. ఎఱుఁగక చేయుతప్పిదము ♦ లెంతటివైనను, దీనపోషణా
చరణుఁడ వార్తబంధుఁడవు ♦ సర్వజగత్పరిపోషకుండవుం
గరుణమెయిం క్షమింపఁదగు ♦ గాని కనుంగొని కుపితుండవైన, నా
శరణఁ జరించుమూర్ఖులకుఁ ♦ గల్గునె జీవన మేఱఁగంబునన్.

ఇట్లు లోకరక్షకుండవైన నీవే కోపించినయెడల నాకింక దిక్కెవ్వఁడి?
తండ్రియే కోపించిన బిడ్డ లెందుఁ దలదాఁచుకొనఁ గలుగుదురు?

శా. తండ్రివి మాకుమూర్తులకుఁ ♦ దండ్రివి లోకచయంబునంతకుం
దండ్రివి మాకు నెల్లరకుఁ ♦ దప్పుల నెన్నిటి మేముచేసినం
గిండ్రతఁ గోపమూని మముఁ ♦ దిట్టుట కొట్టుటమాని, సత్కృపం
దండ్రి! హితంబుతో సుతుల ♦ తప్పులు గావక కోపగింతువే?

తే. గీ. నీవు కోపమూని • నిల్వ వేఱొకచోటు
లేదు మాకు, నెచట • నాదరణము
కలుగ దఖిలలోక • కర్తవై నెచటను
జేర మేము నీదు • వార మయ్య.

అయ్యయ్యో! ఇంకను మాయయ్యకు నాపై నలుక పోలేదా? కృష్ణా! మాధవా! భవత్కరుణాతేజః ప్రసారమున మదీయాజ్ఞానాంధకారము దొలఁగింపుము. లేకున్న నాకు వేఱు శరణంబు లేదు. నాయొనర్చిన దానికై నేసందుచున్న పశ్చాత్తాప మింతయని చెప్పుటకు నానోరు చాలకున్నది. ఐననేమి? నామనస్సునఁగల దంతయుఁ దెలియఁజాలిన నీకు నేనోటితో వేఱుగఁ జెప్పవలెనా? అంతయు నీ వెఱుఁగుదువు. నీకుఁ దెలియనిది లీలావిభూతియందును, నిత్య విభూతియందు మఱియెందును లేదు, కావున నీకుఁ బ్రియుఁడై నీయనంత మహాత్మ్యమెఱుంగఁ జాలినవాఁడే మహాత్ముఁడు. నీపాదపద్మము లాసించు భూమియే పుణ్యభూమి నీకైంకర్యమున కుపయుక్తములగు నేపదార్థములైనను పవిత్రములే; తదితరములు నన్నుఁబోలు జ్ఞానశూన్యులచే నుపయోగింపఁదగు దృణప్రాయములు.

సీ. నీకు వందన మిడ • లేకున్న జగములఁ
గలఁగింపఁదగు బాహు • బల మదేల?
నీచింత లేకున్న • నిష్ఠాగరిష్ఠతఁ
దవిలి చేసెడి గొప్ప • తపసు లేల?
నీపాదజలజసా • న్నిధ్యముఁ గను వాలి
శరణు వేఁడనిపది • శిరము లేల?
నీమూర్తిదర్శించునిండు • సంతోషంబుఁ
గాంచకుండిన వేయు • కన్ను లేల?

తే. గీ. నీకుఁ బ్రియమైన కార్యము ♦ లొనరపనట్టి
ధనము లేల? రాజ్యంబేల? ♦ ధైర్యమేల?
నీకు భక్తుండుగాక యే ♦ లోకమునను
జననమందిన పూరుషు ♦ జన్మమేల?

శ్రీహరీ! నీదయ లేకున్న నాకీస్వర్గరాజ్య మొందఁగలనా? నాక భవనము లెందుకు? ఇంద్రత్వమొందుటకు? దేవేంద్రత్వ మొందుటకు? కాల్పనా? నారాయణా! వాసుదేవా! నీవు నన్నిప్పుడు కరుణింపకుండినను ఏలఁ నేటిందాకయుండి కల్పాంతముదాఁకి నా ప్రాణములు పోవుదనుక భక్తపుణ్యచారిత్ర సంకీర్తనము చేయుచుండెదను. అప్పటికైన నీకృప రాదా! అప్పటికైన నా పాపము లంతరింపవా? అప్పటికైన నా తాపము శమింపదా?

సీ. మకరంబులోఁ జొరి ♦ మరణింపఁగానున్న
కరిరాజుఁ బ్రోచిన ♦ కరుణ యేది?
దుర్వాసునస్త్రంబుఁ ♦ దునిమి యాయంబరీ
షునృపాలుఁ గాచిన ♦ సరణి యేది?
దుష్టుఁడైన సుమాలిఁ ♦ దోలి మకొమ్మల్లర
వనియుంగఁజేసిన ♦ దయయు నేది?
యమకింకరులు పట్టి ♦ నెట్టియజామిళు
న్నామముఁ గాపాడిన ♦ ప్రేమ యేది?

తే. గీ. యేది ప్రహ్లాదు, నారదు ♦ నింక వాయు
నందనుని, శుకయోగిని ♦ నాకుజముని
వర్యు; నలవిభీషణు నింక ♦ భక్తజనుల
నొట్లకోలఁది రక్షించిన ♦ కూర్మి పెంపు.

అకటా! గోపికానాథుని దయ నాపై నెప్పటికిని రాదేమొ! అట్లు తలంతునా! అతఁడు దీనవత్సలుఁడే! (యోచించి) ఓహో! తెలిసినది. విశదమైనది. ఓరీ! దేవేంద్రా! నీచా! నీవెంత గర్విష్ఠుఁడవు! శ్రీకృష్ణ

పిండబ్రహ్మాండంబును బాధింపఁ జాలిన బలవంతుఁడవా! నీవొక శాన్యపాస రేమిగాము. వేయిపాళ్లు అగ్నివృష్టి గురియఁ గల్గినను నా మహామహుని పాదరేణువునైనఁ గదల్పఁ గల్గుదువటరా! నీవు నొప్పించినది యూతని కళిప్రీతి కరంబులగు గోపాలక గోఘూషంబులను, అందుకొఱకే యా దేవదేవుని కింత యాగ్రహము కలిగినది. లేకున్నఁ గలుగనే కలుగదు. ఆతఁడాశ్రిత వర్గములగు గోయూథములను, గోపాలురను నొప్పింప నుండిన నీపై నాతఁడు కోపించియే యుండఁడు. కావున నీచేష్టలు. లోనై యార్తినొందిన గోపాలురను గోవులను క్షమింపవేఁడుకొనుము. అప్పును నీపై నీయయ్యకుఁ గరుణవచ్చును. ఔను నిజమే. అట్లు చేసెదను.

సీ. మునుల కందఁగరాని ♦ ఘనుని నెయ్యుని గాఁగఁ
బడసిన గోపాల ♦ బాలులార!
బ్రహ్మకైనను లేని ♦ పరమేశు సంసేవ
గలిగిన గోపికా ♦ కాంతలార!
హరి కృపాదృష్టితో మిమ్ము ♦ నిరతంబుఁ గాపాడ
సురుచిరాన్యనిధులైన ♦ గోవులార!
వైకుంఠవాసుఁడు ♦ వరలు నా యూరనే
మనుచున్న వ్రేపల్లె ♦ జనములార!

తే. గీ. వినుఁడి కోపాన నేమిమ్ము ♦ వెతలఁ బంది
చేయు రాళ్ళనుగురిపించి ♦ శ్రీహరియెడ
గొప్ప నేరము సలిపితిఁ ♦ గూర్మిననుఁ
జే క్షమింపవె పంతముల్ ♦ వేయునిఁకను.

(నమస్కరించును. తెరయెత్తఁబడఁగా అంతటను వెలుగనున గోవర్ధనగిరి గుహాలో నిద్రించు గోపాలురు; గోపికలు; గోవులు; వగైరా. ప్రాయించు క్రమముగ కనఁబడుచుండును.)

దేవేం—ఎట్లు! నిజముగా నాభాగ్యము పండెనా! నా శ్రీకృష్ణుని, నా చిన్నికృష్ణుని, నా నల్లకృష్ణుని, గోపికానాథుఁడగు నాకృష్ణుని సర్వలోక పూజ్యుండగు నాకృష్ణునిజూచు భాగ్యమబ్బెనా!

ఉ. శ్రీహరి! నీపదాబ్జములఁ • జిత్తమునన్నలపోసి కార్య సం
దోహములెల్ల నిండుమతి • తో నుతి నీపరమంచు నెంచియో
మోహమునందుఁ గ్రుంకకయె • మూర్ఖమునీకనయంబునంచి, వే
రూహలఁబోకయున్న విమ • లోన్నతి సౌఖ్యపదంబులందరే!

ఉ. ఎవ్వఁడు లోకసంచయము • నెప్పుడు కూరిమిఁ బ్రోచు; నబ్జజుం
డెవ్వనిపాదపద్మముల • నిచ్చ తెరియఁగ భజియించి ధీయుతుల్
నివ్వటిలంగ సృష్టిగడు • నేర్పుతో మతిఁ జేయఁజాలు నే
నవ్విభుపాదపద్మముల • నత్యనురాగముతో భజించెదన్.

ధన్యోస్మి! ధన్యోస్మి! (శ్రీకృష్ణుని పాదములపైఁ బడును).

కృష్ణ—దేవరాజా! వందనములు! వందనములు! [illegible] ఆ తాము మ్రొక్కఁదగునా? ఇది పెద్దలు జూచిన నన్ను నింద సేయుదురు. దయయుంచి లెండు. (లేవనెత్తి) ఇప్పుడు జరిగిన పనికై మీరు వగవకుఁడు. మనమిద్దరము చాలకాలమునాఁటి నెయ్యులముగదా?

దేవేం—కృష్ణా! నీతో నెయ్యుఁడగా నెంతటివాఁడనా? నీ భృత్యుండను.

కృష్ణ—అట్లిప్పటికి సెలవీయఁజనదు. తాము సర్వలోక పూజ్యులు. తమయుత్సాహము కొఱకే చిత్రతరనాటకము మాచే నాడించితిరి. అంతియేగాని వేఱేమియున్నది?

దేవేం—(నవ్వి) దేవదేవా! ఏనాటకమెవ్వరిచే నాడించుటకును సర్వ జగన్నాటక సూత్రధారివగు నీవ సమర్థుఁడవు. సర్వకర్మంబులు నీవిలాసములే. కొఱకు శ్రీకృష్ణావతార నాటకంబున లోక శాంతి

కఠినమగు ఘోరరాక్షస సంహారాంకముయొక్క ప్రదర్శనమునకై దేవతలను ప్రేక్షకవర్గ మెదురుచూచుచున్నది.

కృష్ణ—మిత్రులగు దేవరాజు సంకల్పసిద్ధులు.

దేవేం—స్వామీ! మిత్రుఁడనని నన్ను గౌరవించితివి గావున, నామైత్రిత్వము చాటించుచు నీకొక మేలువార్త నెఱింగించెదవినుము.

తే. గీ. నీదు సహతేజయాంశమ్మ ♦ నీకు ప్రియము
సేయఁగాఁ, గుండినేశుని ♦ చిన్నితనయ
యై జనించె నీయవతారమందు ♦ వినుము!
రుక్మిణీనామలాలిత ♦ రూపవిభవ
నామెఁదగు సమయంబునఁ ♦ బ్రేమతోడ
భార్యగాఁగొని సుఖములఁ ♦ బడయుమీవు.

కృష్ణ—దేవరాజ దీనిచే ధన్యుఁడను.

దేవేం—మఱియునో దేవా! నీచే రక్షింపఁబడు నీవ్రేపల్లె ప్రజకు నావరమనావశ్యకము. ఐనను ఎవరుగావించిన చెఱుపు వారిచే చక్కబెట్టించుట నీతిపథము కావున,

తే. గీ. వరమునిచ్చితి హిమశిలా ♦ వర్షమునను
ముందునలె వీరలెల్లను ♦ మోదమునను
సర్వసంపదలను పసు ♦ సంఘములను
గలిగి సుఖములనెప్పుడుఁ ♦ గాంతురుగాక!

కృష్ణ—కృతార్థులమైతిమి.

దేవేం—(మఱల కృష్ణునకు నమస్కరించి) స్వామీ! నేనాజ్ఞఁగొనియెదను.

కృష్ణ—చింతామణీపీఠంబున భద్రులరగుఁడు.

(దేవేంద్రుఁడు నిష్క్రమించును).

కృష్ణు—(ఒక్కింతసేపు మురళి వాయించి) తండ్రీ! తెల్లవారినది. లెండు. లెండు.

అందఱు—(మేల్కాంచి, ఒడళ్లు విఱచుకొని, ఆవులింపుచు దిక్కులు చూచి ఆశ్చర్యము నటింతురు).

నందు—ఓరీ! కృష్ణా! రాత్రి యెంత చిత్రమైన కల వచ్చినదిరా?

కృష్ణు—నాన్నా! ఏమది?

నందు—పెద్దరాళ్ళవాన నేడహోరాత్రములు కురిసినదట. మనలను గోపులను ముప్పతిప్పలు పెట్టినదట. వ్రేపల్లె కల్లోలమైనదట.

అందఱు—నాకు నట్టికలయే వచ్చినది. నాకట్టిదే వచ్చినది.

కృష్ణు—(నవ్వుచు) నాన్నా! నిన్నటి రేయి మీరందఱు పశుస్వాస్థ్యము లెక్కువగా మెక్కుటచే పీడకల వచ్చినది. అదిగో! చూడండి. వ్రేపల్లె యప్పటియట్లు కలకలలాడుచున్నది.

గోపిక—నీవీకొండను యెత్తి ఘోరమైన రాళ్ళవాన గురియకుండగ పట్టి నట్లు కల నాకువచ్చినది మాధవా!

అందఱు—ఔనౌను! నాకునట్లే. నాకునట్లే!

కృష్ణు—మేలు. మంచికల. నేనీపెద్దకొండనెత్తుటే! కలలోనైన నీకది పెట్టిగాదోపలేదా!

నందు—ఎట్లయిననేమి' అందఱము క్షేమముగానున్నాము. లెండు. లెండు. లేఁగలను, తల్లిమాపులవద్దకు తోలి పాలుదీయుఁడు. ఓరీ! పాలకుండల తోముఁడు. సమువుసు వ్రేపల్లెకు. పండుగ వంటలుఁడిని, చాలసేపీగట్టుకొద్ద కూర్చొనాము.

బలరా—ఔను! తండ్రి! ఎట్టి యనుభవములును తత్కాలమున నిజములు. ఆపిదప అనుదినకార్యములకు మఱలునప్పుడా యనుభవములే స్వప్నతుల్యము లగును. ఇది లోకమర్యాద. కావున నిట్లగుగాక!

భరతవాక్యము.

ఉ. ధారుణిగర్వభారమున • ధర్మ మధర్మ మెఱుంగ కుంఠితం గా
నేరునదీనులకా పెతల • వింతయుఁగూర్పక, గోగణంబులకా
కూరిమిఁబోషించి మేఁతలిడి • గొప్పగఁగాంచుచు సర్వసంపదల్
చేరఁగ కృష్ణుసెప్పమును • చిత్తములందున నెంత్రుఁగాపుతకా

అందఱు—శోభాస్తు.

(నిష్క్రమింతురు).

తే. గీ. అఖిలలోకేశు సర్వజ్ఞు • నాదిపూరుషు
శ్రీశు, గోవిందు, నచ్యుతుఁ, • జింతఁజేసి
వ్రాయఁగల్గితినాటక • రాజమును
దాసినృప సన్నిధియునుజేయు • పలుకుపసకి.

శ్రీశోభనాద్రిశ్వరో విజయతేతామ్.

శ్రీరామార్పణమస్తు.



శ్రీశోభనాద్రి లక్ష్మీనృసింహస్వామినేనమః

తప్పొప్పుల పట్టిక.



పే.	పం.	తప్పు.	ఒప్పు.
2	16	భాష	భాష
3	6	తెలప	తెలుపు
2	23	గింపు	గిపపు
5	7	వైపసను	వైపు సను
7	1	[illegible]	[illegible]
7	23	[illegible]	[illegible]
[illegible]	[illegible]	నా[illegible]	వా[illegible]
12	25	వా[illegible]	వార్థ
13	12	పూట	యూట
15	19	[illegible]	[illegible]
22	15	నాధు	నాథు
23	8	నా[illegible]	నా[illegible]
23	15	సుము[illegible]	[illegible]సుము[illegible]
27	2	[illegible]	[illegible]
28	18	[illegible]	[illegible]
28	19	స్తోం	వ్తోం
28	20	వాక్యం	వా[illegible]ం
40	14	[illegible]	[illegible]
43	5	[illegible]	[illegible]
46	6	[illegible]	[illegible]

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
48	10	సుగు	దును
50	3	సంత	షంత
50	13	సుగా	మునగా
52	13	[illegible]	[illegible]
54	7	భస	భష
54	23	బడి	ంది
54	25	ఖం	ఖం
56	7	గోపా	గోపా
58	5	[illegible]	[illegible]
58	13	పస	పస
59	7	ము	పము
59	8	[illegible]	[illegible]
59	10	[illegible]	[illegible]
59	11	[illegible]	[illegible]
59	23	[illegible]	[illegible]
59	24	[illegible]	[illegible]

